
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 26, మార్చి 2023 | 16 పేజీలు

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 51





2లో...

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

**: జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ



వివరాలు 2 లో..

### ఆర్టీసి కార్గో ద్వారా.. భద్రాద్రి రాములోరి

# తలంబ్రాలు

- భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- మొబైల్ నెంబర్లకు రూ.116 ఫోన్ పే, గూగుల్ పే చేస్తే రశీదులు
- 30న శ్రీరామనవమి

నడిగూడెం, ప్రభాతవార్త : భద్రాద్రి సీతారాముల తలంబ్రాలను నేరుగా భక్తుల వద్దకు చేరవేసేలా వినూత్న కార్యక్రమానికి ఆర్‌టిసి, దేవదాయశాఖ శ్రీకారం చుట్టింది. కార్గో ద్వారా స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు నేరుగా భక్తుల ఇళ్లకు పంపనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, నార్కెట్‌పల్లి, మిర్యాలగూడ, దేవరకొండ, సూర్యాపేట, కోదాడ, యాదగిరిగుట్ట బస్ డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల పరిధి లోని కార్గో కార్యాలయాల్లో సీతారాముల కళ్యాణంలో వాడిన తలంబ్రాలు నేరుగా ఇంటి అడ్రస్‌కు పంపించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఆయా బస్ డిపోల మేనేజర్లను సంప్రదించి ముందుగా వివరాలను నమోదు చేయించుకోవాలి. వారు సూచించిన మొబైల్ నెంబర్లకు ఫోన్ పే, గూగుల్ పే చేస్తే రశీదులు పంపుతారు.





## మినీ బ్యాంకులుగా..

# రేషన్ దుకాణాలు



2లో...

- ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారనున్న చౌకధరల దుకాణాలు
- ఇంటిపన్ను, విద్యుత్ బిల్లుల చెల్లింపునకు అవకాశం

ప్రభాతవార్త-నల్లగొండ : కమీషన్ డబ్బులు సకాలంలో రావు..ఇచ్చేవి సరిపోవడం లేదు..కనీస వేతనాలు చెల్లించాలి..ఉద్యోగ భద్రత కల్పించాలి.. ఇలాంటి డిమాండ్లతో రేషన్ డీలర్లు తరచూ ఆందోళనలు చేపడుతూనే ఉంటారు. వీటికి పూర్తిస్థాయిలో కాకపోయినా ఎంతోకొంత ఆదాయమార్గం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగానే రేషన్ దుకాణాలను మినీ బ్యాంకులుగా మార్చాలని నిర్ణయించారు. ఆదిశగా కసరత్తు మొదలు పెట్టారు. బియ్యం, కిరోసిన్, సరుకుల పంపిణీకి పరిమితమైన రేషన్ దుకాణాల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న డీలర్ల సాదకబాధకాలు గుర్తించిన ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.



2లో...

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కోదాడ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

దేశ ప్రజల మీద లక్షల కోట్ల పన్నులు వేసి దేశ సంపదను అదాని, అంబానీలకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దోచిపెడుతుందని సిపిఎం రా ష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఎం చేపట్టిన జన చైతన్య యాత్ర శనివారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సీపీఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

## ఆకుపాములలో ఘోర రోడ్డు ప్రమాదం

### కూలీ పనులకు వెళ్లి కానరాని లోకాలకు





2లో...

మునగాల, మార్చి 25 ప్రభాతవార్త

కూలీ పనులకు వెళ్లిన వారు రోడ్డు ప్రమాదానికి గురై కానరాని లోకాలకు చేరిన ఘటన మండల పరిధిలోని ఆకుపాములలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సూర్యా పేట జిల్లా మునగాల మండలం ఆకుపామల గ్రామ శివారు లోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై రహదారి

### రాహుల్ గాంధీని సస్పెండ్ చేయడం

## హేయమైన చర్య

**-కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



2లో...

బొమ్మలరామరం, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఎంపీ రాహూల్ గాంధీని బిజేపీ ప్రభుత్వం కక్ష్య సాధింపులలో భాగంగా పార్లమెంట్‌లో అదాని కుంభకోణాలు బయటకు తీస్తున్నాడనే నెపంతో రాహూల్‌గాందీని కావాలని కోర్టు ద్వారా శిక్ష పడేటట్టు చేసి ఎంపీగా బహిష్కరించడం, సస్పెండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. శనివారం మండల కేంద్రంలో నరేంద్రమోడీ దిష్టి బొమ్మను తగలబెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. భారతదేశానికి రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యే ఛాన్స్ ఉన్న తునప్రాయంగా వదులుకున్నారని, పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున వారి

## ఆర్టీసి కార్గో ద్వారా భద్రాద్రి తలంబ్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీరామనవమి వేడుకలు భద్రాచలం శ్రీసీతారామస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రాష్ట్ర నలుమూలల నుండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎంతో మంది భక్తులు వచ్చి సీతారాముల కళ్యాణాన్ని కన్నుల విందుగా తిలకిస్తారు. ఈ నెల 30న శ్రీరామనవమి వేడుకలు జరగనున్నాయి. అవకాశాలు ఉన్న భక్తులు స్వయంగా స్వామి వారి కళ్యాణాన్ని తిలకిస్తారు. వెళ్లలేని, అవకాశం లేని భక్తులు టెలివిజన్‌లలో వీక్షిస్తారు. ఈ నేపథ్యంలో టిఎస్‌ఆర్‌టిసి, దేవదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సీతారాముల కళ్యాణాన్ని స్వయంగా చూసే భాగ్యం లేని భక్తులకు ఏర్పాట్లు చేశారు. సీతారాముల తలంబ్రాలను నేరుగా భక్తుల వద్దకు చేరవేసేలా వినూత్న కార్యక్రమానికి ఆర్‌టిసి, దేవదాయశాఖ శ్రీకారం చుట్టింది. ఆర్‌టిసి ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను కార్గో ద్వారా స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు నేరుగా భక్తుల ఇళ్లకు పంపనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్ డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల పరిధిలోని కార్గో కార్యాలయాల్లో రూ. 116 చెల్లిస్తే సీతారాముల కళ్యాణంలో వాడిన తలంబ్రాలు నేరుగా ఇంటి అడ్రస్‌కు పంపించే విధంగా ఏర్పాట్లు చేశారు. నల్లగొండ, నార్కెట్‌పల్లి, మిర్యాలగూడ, దేవరకొండ, సూర్యాపేట, కోదాడ, యాదగిరిగుట్ట బస్ డిపోలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నాయి. ఆయా బస్ డిపోల మేనేజర్లను సంప్రదించి ముందుగా వివరాలను నమోదు చేయించుకోవాలి. వారు సూచించిన మొబైల్ నెంబర్లకు ఫోన్ పే, గూగుల్ పే చేస్తే రశీదులు పంపుతారు. అనంతరం తలంబ్రాలు ఆర్‌టిసి కార్గో ద్వారా పంపిస్తారు. ఈ మేరకు గ్రామాల్లో ఆర్‌టిసి అధికారులు ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు. భద్రాచలం సీతారాముల కళ్యాణం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న నేపథ్యంలో వెళ్లలేని భక్తులు రూ. 116 చెల్లించి తలంబ్రాలు తెప్పించుకోవడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయా ఆర్‌టిసి డిపోల అధికారులు కోరుతున్నారు. సీతారాముల కళ్యాణం కన్నులవిందుగా చూస్తేనే జన్మతరలించినట్లు భక్తులు భావిస్తా_రు. తలంబ్రాలను తాకితే పుణ్యమని భక్తుల నమ్మకం. లోక కళ్యాణంగా భావించే భద్రాది సీతారాముల వారి కళ్యాణానికి ఎంతటి ఖ్యాతి ఉందో కళ్యాణంలో వినియోగించే తలంబ్రాలకు సైతం అంతే ప్రత్యేకత ఉంది. ఆ తలంబ్రాలను తాకితే పుణ్యమని భక్తులు భావిస్తున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం ఆర్‌టిసి, దేవదాయశాఖ కార్గో ద్వారా తలంబ్రాలను భక్తుల ఇళ్లకు పంపే కార్యక్రమాన్ని చేపట్టింది.

## మినీ బ్యాంకులుగా రేషన్ దుకాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

**రేషన్ దుకాణాల్లో పౌరసేవలు..**

తపాల శాఖ వారి ఐపిపిబి(ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు) సహకారంతో రేషన్ దుకాణాల్లో పౌర సేవలను విస్తరించాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో మినహాయిస్తే..బ్యాంకింగ్ సేవలు అంతగా అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఉపయోగపడుతుంది. వినియోగదారులు తమ విద్యుత్తు, నల్ల, ఫోన్ తదితర బిల్లులను ఇక్కడున్నంటే చెల్లించవచ్చు. నగదు, డిజిటల్ లావాదేవీలు కొనసాగించవచ్చు. దీనివల్ల ప్రజలకు బ్యాంకింగ్, డిజిటల్ సేవలు మరింత సులభంగా, సౌకర్యవంతంగా మారతాయి. 0-10 సంవత్సరాల్లోపు వారికి ఇక్కడ నుంచే ఆధార్‌కార్డు జారీ చేయొచ్చు. ఉపాధిహామీ కూలీ డబ్బులు, ఆసరా పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉంటుంది.

**ఐపిపిబి యాప్ ద్వారా...**

రేషన్ డీలర్ల చరవాణిలో స్మార్ట్‌ఫోన్‌లో ఐపిపిబి యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ప్రత్యేకంగా డిజిటల్ ఖాతా తెరవాలి. దీనిద్వారా రూ.10వేల వరకు నగదు, డిజిటల్ లావాదేవీలు నిర్వహించొచ్చు. స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన ఉన్నవారికే ఇందులో అవకాశం కల్పించనున్నారు. ఇందుకోసం మండలాల వారీగా డీలర్లు ముందస్తు అవగాహన కల్పిస్తారు. ఆపై ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈనెల 31వ తేదీలోపు దరఖాస్తులు పరిశీలించి, అనుమతి పొందిన వారికి ఎలాంటి డిపాజిట్ లేకుండానే ప్రతినిధిగా నియమించనున్నారు. ఆతర్వాత వచ్చేవారికి రూ.5వేలు డిపాజిట్‌గా స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. వీరిని బ్యాంకుమిత్రగా పేర్కొనే అవకాశముంది.

**డీలర్లకు కమిషన్ విధానంలో అదనపు ఆదాయం..**

లావాదేవీలు విస్తరిస్తే తదనుగుణంగా డీలర్లకు కమిషన్ విధానంలో అదనపు ఆదాయం సమకూరనుంది. ప్రతి లావాదేవీకి రూ.4చొప్పున, నెలలో రూ.5లక్షలు దాటితే మరో రూ.11చొప్పున చెల్లించనున్నారు. ప్రతి నెలా పక్షం రోజులపాటు రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుంది. ఆతర్వాత డీలర్లు ఖాళీగానే ఉంటారు. ఈ సమయాన్ని డిజిటల్ లావాదేవీలకు వినియోగించడం వల్ల సమయం కలిసొస్తుంది. ఆదాయమూ సమకూరుతుంది. మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్నవారు బ్యాంకింగ్ సేవల కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరమూ ఉండదు.

**మొదలైన దరఖాస్తుల ప్రక్రియ..**

ఆసక్తి ఉన్న డీలర్లు తమ ఆధార్, పాన్‌కార్డు, నివాసం, ఆదాయ ధృవపత్రాలతోపాటు ఎలాంటి నేరచరిత్ర లేదని రూఢీ చేసేలా పోలీస్‌శాఖ నుంచి ఎన్‌ఓసి పొందాలి. వీటన్నింటి ఆధారంగా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు అనుమతి జారీచేస్తారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)



అర్పించారు. పట్టణంలో డప్పు చప్పుళ్లతో ది ్వచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో దేశ ప్రజలకు మోదీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్క భారతీయుడి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని చెప్పి నేటికీ రూ. 15 కూడా వేయలేదన్నారు. అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి రైతుల పెట్టుబడిని రెట్టింపు చేశారన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఒక్కొక్కటిగా అప్పనంగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమరి ్శంచారు. బీసీల కులగణన చేయకుండా కేంద్ర ప్రభుత్వమే అడ్డుపడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు, ప్రశ్నించే వారు ఉండొద్దని రాహూల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం ప్రధాని మోదీ నియంతృత్వానికి పరాకాష్ట అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ బీజేపి పాలనలో రోజు రోజుకు దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని, పేదవారు మరింత పేదవారుగా, ధనికులు మరింత ధనవంతులుగా అవుతున్నారన్నారు. పేదవారు, రైతులు, కార్మికులపై గత తొమ్మిదేళ్లుగా దాడులు పెరుగుతున్నాయన్నారు. యజమానులకు అనుగుణంగా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చా రన్నారు. ప్రజల మీద లక్షల కోట్ల పన్నులు వేసి అదానీ, అంబానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో బిజెపి వ్యతిరేక శక్తులతో కలిసి పోరాడుతాయమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, ముత్యాలు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహూల్‌గాంధీని సస్పెండ్ చేయడం హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబం స్వాతంత్ర్యం నుండి నేటి వరకు ప్రాణత్యాగాలు లెక్కచేయకుండా ప్రజలకు మేలు చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం అంబానీ, అదాని గ్రూపులకు చాక్లెట్ పంచిన విధంగా కాంట్రాక్ట్‌లు, ఎరిపోర్ట్స్ అప్పజెప్పి దేశ సంపదను కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహూల్‌గాంధీపై చేసిన సస్పెండ్ ఎత్తకపోతే దేశ వ్యాప్త ఉద్యమాలు చేస్తామని, మూకుమ్మడిగా కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, ఆదం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, జూపల్లి శ్రీకాంత్, జూపల్లి చంద్రమౌళి, తునికి మహేష్, గట్టయ్య, నందరాజుగౌడ్, మైలారం ఈశ్వర్, ఎంపీటీసీ సీ.ఆర్.నాయక్, రామిడి శ్రావణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాములలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

మధ్యలో డివైడర్ల మధ్యలో నాటిన మొక్కల పనుల్లో నిమగ్నమైన కూలీలను హైద్రాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడపడ ంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో పనుల్లో నిమగ్నమైన నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన నేలమర్రి వినోద్(30), తుమ్మల ధనమ్మ(55) మృతి చెందారు. ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు చెవుల రోశమ్మ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగా త్రులను ఖమ్మం వైద్యశాలకు తరలించారు. దినసరి కూలీ పనులకు వచ్చిన వారు పనులు ప్రారంభించిన గంటలోపే ఈ ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. సంఘటనా స్థలాన్ని మునగాల సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. భారీ రోడ్డు ప్రమాదం సంభవించడంతో సంఘటనా స్థలాన్ని సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంతో కూలీల కుటుంబాల్లో పెను విషాదం సంభవించింది. గ్రామానికి సమీపంలోనే కూలీలు మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

## ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

మానవ తప్పిదాలు, అజాగ్రత్త వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఈ ప్రమాదం కూడా లారీ డ్రైవర్ తప్పిదం, అజాగ్రత్త వల్లనే జరిగిందని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎప్పటికప్పుడు నూతన పద్దతుల్లో కృషి చేస్తున్నామని, ఇలాంటి ప్రమాదాలు సంభవించడం బాధాకరమన్నారు. ఆయన వెంట డిఎస్పీ వ వెంకటేశ్వర్‌రెడ్డి, మునగాల సీఐ ఆంజనేయులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

మందిరంలో ఈనెల 23 రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మార్చి 30న శ్రీరామనవమి, ఏప్రిల్ 6న హనుమాన్ జయంతి, ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 9న ఈస్టర్ పండుగల సందర్భంగా ఎస్.పి అన్నారు. అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావులతో కలిసి శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసం, శ్రీరామ నవమి, హనుమాన్‌జయంతి ఇతర పండుగలను శాంతియాతంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసి పండుగ జరుపుకునే విధంగా సహకరించాలని, శాంతి కమిటి సభ్యులు చేసిన సలహాలు సూచనలు అనుసరించి పండుగల సందర్భంగా జిల్లా యంత్రాంగం వివిధ శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, త్రాగునీరు ఏర్పాట్లు ఈద్గా మసీదులు, ఖబరిస్తాన్ వద్ద పిచ్చి మొక్కలు , పొదలు, అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించాలని, వీధి కుక్కలు, పందుల బెడద నియంత్రించి పట్టణం శివారుకు తరలించాలని మున్సిపల్ కమీషనర్‌లను ఆదేశించారు. పండుగలు షబీమ్ సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని ఎస్.పి.డి.సి.ఎల్.డి.ఈని ఆదేశించారు. చక్కెర సరఫరాల చేయాలని పలువురు ముస్లిం మత పెద్దలు కోరగా ప్రభుత్వంకు నివేదిస్తూ లేఖ రాస్తామని తెలిపారు. ఈద్గా వెనుక ఓవర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణం చేయాలని, ఈద్గా లోపన మట్టి రోడ్డు బిటిరోడ్‌గా మార్చాలని సభ్యులు హఫీజ్ ఖాన్ కోరగా బి.టి. రోడ్డు వేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అమృత్2లో భాగంగా నిర్మిస్తున్న 13 ఓవర్‌హెడ్ ట్యాంక్‌లో ఈద్గా వెనుక భాగంలో నిర్మాణం చేయనున్నట్లు నల్లగొండ మున్సిపల్ కమీషనర్ తెలిపారు. పట్టణంలో డబుల్‌బెడ్‌రూమ్ సమీపంలో ఎస్.సి. కమ్యూనిటీ హాల్ పక్కన 4ఎకరాలు, కలెక్టరేట్ వెనుక 4 ఎకరాలు ముస్లిం స్మశాన వాటికలకు ప్రభుత్వం కేటాయించిన భూమిలో హద్దులలో కాంపౌండ్ వాల్ నిర్మించాలని సభ్యులు డాక్టర్ ఏఏ ఖాన్, హఫీజ్‌ఖాన్‌లు కలెక్టర్‌ను కోరగా మున్సిపల్ రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మద్యం షాపులు, బెల్ట్ షాప్‌లు నియంత్రణ చేయాలని ఎక్సైజ్‌శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్.పి. అపూర్వరావు మాట్లాడుతూ శాంతి భద్రతలు సమస్య లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునే లా పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేస్తామని షాపులు రాత్రి సమయంలో ఉండే విధంగా పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టె మతసామరస్యం భంగం కలిగించేలా హింసను ప్రేరేపించేలా పోస్టులు పెట్టరాదని ఎస్.పి. కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ ద్వారా నిఘా వుంచి అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అధనపు ఎస్.పి.కె. ఆర్.కె ప్రసాదరావు, డి.ఎస్.పి.లు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

*మునగాల, మార్చి 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్దాశ్రమంలో శనివారం కోదాడ బంజర కాలనీకి చెందిన ట్రాన్స్ జెండర్లు పవిత్ర, నాయకమ్మ పేరు మీదుగా మేఘమాల, దివ్య, రాధిక, వైశాలి, శ్రావణి, సంధ్య, ప్రసన్నలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏటా ఇలానే జరుపుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలంపల్లి సుధాకర్‌గౌడ్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, మట్టపల్లి అంజన్న, దాతల బంధువులు, బీసీ విద్యార్థి సంఘం నాయకులు సురగాని పరశురాం, బడేటి సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో మూడు రోజుల పాటు యోగా మహోత్సవాలు

*కోదాడ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త*




స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో హార్ట్‌లత్‌నెస్ ఇనిస్టిట్యూట్, శ్రీరామచంద్రమిషన్, సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా కళాశాలలో శని వారం యోగా మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని యోగా వలన ప్రాణాయామం, ధ్యానం తదితర వాటిని దినచర్యగా చేసుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ యోగా మహోత్సవాలు 25 నుండి మూడు రోజుల పాటు కళాశాల ప్రాంగ ణంలో నిర్వహించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, వం^ప్రసాద్, అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డైరెక్టర్ నాగార్జునరావు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన విజయవంతానికి ప్రచారం

*నడిగూడెం, మార్చి 25 ప్రభాతవార్త*



మండలంలోని వల్లాపురం గ్రామంలో ఈ నెల 26న నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎంపిపి యాతా కుల జ్యోతి మధుబాబు, నాయకులు శనివారం మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానించారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా సమ్మేళనానికి హాజరవుతున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కంటి అద్దాల పంపిణీ

*అర్వపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కోడూరు గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్లో గతంలో కంటి పరీక్షలు చేయించుకున్న 56 మందికి శనివారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు నాగమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో అలముకున్న విషాదచాయలు

*నడిగూడెం, మార్చి 25 ప్రభాతవార్త*

రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు. నిత్యం ఏదో ఒక పని చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. రోజు వారీ కూలీ నిమిత్తం పనులకు వెళ్లారు. లారీ రూపంలో మృత్యువు పనుల్లో నిమగ్నమైన వారిని వెంటాడింది. ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన ఇరువురు మహిళలు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. 65వ నెంబర్ జాతీయ రహదారి మునగాల మండలం ఆకుపాముల వద్ద డివైడర్‌లపైన పూల మొక్కలకు పాదులు చేస్తూ నీరు పోస్తున్నారు. ఈ క్రమంలో డివైడర్ పక్కనే ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో అక్కడే ఉన్న నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి నేలమర్రి వినోద(30), తుమ్మల ధనమ్మ(55) మృతి చెందారు. మృతురాలి వినోదకు భర్త, నాలుగు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ధనమ్మకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రోజు రామాపురం నుండి కూలీ నిమిత్తం జాతీయ రహదారిపై జిఎంఆర్ సంస్థలో దినసరి కూలీలుగా పనులకు వెళ్లి వస్తుంటారు. జరిగిన సంఘటన గ్రామ ప్రజలను విషాదంలో ముంచెత్తింది. గ్రామంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ. వారి మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.





## మానవత్వం చాటుకోని మృత్యువు ఒడిలోకి

*ఆత్మకూర్ఎస్, మార్చి 25, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండల్ నసీంపేట గ్రామానికి చెందిన సర్పంచ్ రవి అన్న కుమారుడు ములకలపల్లి మధు సూర్యాపేటలోని రిలయన్స్ డిజిటల్ షాప్‌లో పనిచేస్తున్నాడు రోజు మాదిరే శుక్రవారం షాప్ బందు ఐత తరువాత రాత్రి సుమారు 10 గంటలకు కుడ కుడ రోడ్ నుండి బయలు దేరి ఐలాపురం దగ్గర హైవే మీదుగా ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో చివ్వెంల మండలం రోలబండ తండా సమీపంలో రెండు బైక్‌లు ఢీకొని ఖమ్మంకు చెందిన అతను ప్రాణాపాయ స్థితిలో ఉండగా అతనిని కాపాడటం కోసం తన బైకును రోడ్డు పక్కన నిలిపి అతనిని అంబులెన్స్ ఎక్కించి తన మానవత్వం చాటుకున్నాడు కాని దేవుడు అంత మానవత్వం పనికి రాదనీ తన వడిలోకి తీసుకున్నాడు. ఇంత మంచి మనిషిని చూడటానికి పలు గ్రామాల నుంచి తండోప తండాలుగా వచ్చారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో ఉన్న పోస్టుమాస్టర్ దగ్గరికి వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధు శోభయాత్ర ఘనంగా జరిగింది. ఈ శోభయాత్రలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మరల చంద్రారెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, తుడి నర్సింహరావు, ఎంపీటీసీ నాగగాని ఎల్లమ్మ కన్నయ్య, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై వేటు అప్రజాస్వామికం: పటేల్ రమేష్‌రెడ్డి

*పెన్‌పహాడ్, మార్చి 25, ప్రభాతవార్త:*



కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై లోక్ సభలో వేటే వెయ్యండ అప్రజాస్వామికమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలో దిగ్విజయంగా కొన సాగుతున్న హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్రలో భాగంగా గాజుల మల్కా పురం, చీదెళ్ల శనివారం పాదయాత్రకు హాజరైన ప్రజలను ఉద్దేశించి రమేష్ రెడ్డి ప్రసంగించారు. మోడీ అమిత్ షాల నియంతృత్వ పోకడలు మన దేశ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టు వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని టీఆర్ఎస్‌ల 9 సంవత్సరాల అక్రమ, అవినీతి పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, నాయకులు ఎడ్ల వెంకటేస్‌రెడ్డి, రానబోతు శ్రీనివాస్‌రెడ్డి, యాట ఉపేందర్, లింగయ్య సుధాకర్‌రెడ్డి, జాన్‌రెడ్డి, నర్సిరెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, లక్ష్మీనారాయణ, సైదులు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు అర్హత ఉన్నవాళ్లు దరఖాస్తు చేసుకోవాలి: తహశీల్దార్

*ఆలేరు, మార్చి 25, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు అర్హత ఉన్నవాళ్లు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ రామకృష్ణ అన్నారు. శనివారం ఆలేరు మున్సిపాలిటీ వైఎస్ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక అఖిలపక్ష నాయకుల ఆధ్వ ర్యంలో గ్రామసభ నిర్వహించారు. నిజమైన లబ్దిదారునికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బేతి రాములు, గుత్తా శమంతకరెడ్డి, కందుల శ్రీకాంత్, నాయకులు దాసి సంతోష్, చెక్క వెంకటేష్, ఎండీ ఎగ్బల్, బందెల సుభాష్, పత్తి వెంకటేష్, ముది కొండ శ్రీకాంత్, ఎస్కే మహద్మద్, టీంకు, జింకల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ధర్నాలో పాల్గొన్న హరిశంకర్‌గౌడ్

*ఆలేరు, మార్చి 25, ప్రభాతవార్త:*



మా నౌకరీలు మాగ్గా వాలే భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో శనివారం రోజున బీజేపీ పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ అధ్యక్షతన నిర్వహించిన నిరుద్యోగ ధర్నాకు బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాహాని హరి శంకర్‌గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలో కీలక పాత్ర ఉన్న మంత్రి కేటీ ఆర్‌ను బర్తరపు చేయాలని కేసును సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పరీక్షల రద్దుతోఓ నష్టపోయిన విద్యార్థులకు లక్షల రూపాయలు అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దయ్యాల కుమారస్వామి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి: జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్

*అర్వపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:*

ఈ నెల 27న అర్వపల్లిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. శనివారం అర్వపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ, శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేస్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, వార్డు సభ్యులు విద్యా కమిటీ చైర్మన్లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడతో సంపూర్ణ ఆరోగ్యం

పెన్‌పహాడ్, మార్చి 25, (ప్రభాతవార్త):



పోషణ పక్వాడతో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా శిశు సంక్షేమ అధికారి జ్యోతి పద్మ అన్నారు. శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కస్తూరి భా గాంధీ ఆశ్రమ విద్యానిలయంలో పోషణ పక్వాడలో భాగంగా విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడుతూ చిరు దాన్యాలు తీసుకోవడం వల్ల కలిగే మేలును వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర బాలికలకు పోషక విలువలతో కూడకిన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాశిల్దార్ శేషగిరిరావు, సీడీపీఓ కిరణ్మయి, డాక్టర్ స్రవంతి, ఎస్పాఓ ఆశియా జెబిన్, సూపర్ వైజర్లు వీరమ్మ, ఉపేంద్ర, ఆరోగ్య సిబ్బంది వీరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఊర్మిళ, విజయ, సుజాత, బుజ్జమ్మ, ఆశాకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం : ఎంపీపీ నెమ్మాది బిక్షం

పెన్‌పహాడ్, మార్చి 25, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రం భారత దేశానికే ఆదర్శమని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఆత్మీయ సన్మాహక సమావేశాల్లో భాగంగా మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం, చీదెళ్ల, తంగేళ్ల గూడెం గ్రామాల్లో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ప్రతి గృహంలో ఇప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని వృద్ధుల వరకు ఏదో ఒక సంక్షేమ పథకం పొందిన వారేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, ఏసీయేస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు కొండమీది గోవిందరావు, మామిడి అంజయ్య, పొదిల నాగార్జున, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి: సీడీపీఓ శ్రీజ

తుంగతుర్తి, మార్చి 25, (ప్రభాతవార్త):



విద్యార్థినులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిగా గాంధీ పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఎప్పటికప్పుడు ప్రకృతి పరంగా లభించే పండ్లను, కూరగాయలను, చిరుదాన్యాన్ని తీసుకోవడం వల్ల పోషక పదార్థాలు ఎక్కువవడం ఉండడంతో ఆరోగ్యవంతంగా ఉంటామని సూచించారు. అనంతరం విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ నాగలక్ష్మీ, వైద్య సిబ్బంది సైదమ్మ, బారతి, చొక్కయ్య,, నర్సింహాచారి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్గికి ఆహుతి అవుతున్న హరితహారం మొక్కలు...

**పట్టించుకోని అధికారులు...**

నూతనకల్, మార్చి 25, (ప్రభాతవార్త):





పచ్చదనంతో పల్లెలు కళకళలాడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. కొంతమంది అవగాహన రాహిత్యంతో మొక్కలకు నిప్పు పెట్టడంతో అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఎన్‌హెచ్ 365 రహదారి వెంట నాటిన మొక్కల సంరక్షణను గ్రామపంచాయితీలు నిర్వహిస్తుండగా ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్ నుండి ఎర్ర పహాడ్ గ్రామ శివారు వరకు గుర్తు తెలియని వ్యక్తులు గత వారం రోజులుగా నిప్పు పెట్టడంతో రెండు వరుసలుగా నాటిన, ఏపుగా పెరిగిన మొక్కలు కాలిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం నీరుగారి పోతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అదికారులు మండలంలోని ఏ ప్రాంతంలోనైనా చెట్లను నరికి వేయడం, మొక్కలను తగలపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మొక్కల రక్షణ పట్ల రైతులకు అవగాహన కల్పించాలి: పనుల అశోక్ యాదవ్**

హరితహారం కార్యక్రమం ద్వారా ఎన్‌హెచ్ 365 జాతీయ రహదారి వెంట ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణ నిర్వహించవలసిన అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తద్వారానే రైతులు మొక్కలను నిప్పంటిస్తున్నారని తెలిపారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని మొక్కల సంరక్షణ పట్ల రైతులకు అవగాహన కల్పించి మొక్కల సంరక్షణకు తోడ్పాటు అందించాలని వారు కోరారు.

## మంత్రి సహకారంతో నెరవేరిన కళ

పెన్‌పహాడ్, మార్చి 25, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామం నుండి తిమ్మారెడ్డి గూడెం వరకు గత కొంత కాలంగా రోడ్డు బాగోలేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో గ్రామ స్తులకు యేండ్ల నాటి కళ నెరవేరింది. ఈ రోడ్డు మూడు కిలోమీటర్ల మేర మంత్రి నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ నెమ్మాది బిక్షం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సహకారం మరువలేనిదని కొనియాడారు. జిల్లా బీఆర్ఎస్ నాయకులు కొండమీది గోవిందరావు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే రోడ్డును మంజూరు చేయడం జరిగిందని గ్రామ ప్రజా తరపున మంత్రికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు మామిడి అంజయ్య, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, మిరియాల వెంకటేశ్వర్లు, నాయకులు వెన్న సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలోని మొక్కలకు షేడ్ నెట్‌లను ఏర్పాటు చేయాలి: జెడ్‌పీసీఈఓ సురేష్

నూతనకల్, మార్చి 25, (ప్రభాతవార్త):



వేసవిలో ఎండ తీవ్రత నుంచి మొక్కలకు రక్షణ కల్పించడం కోసం నర్సరీలోకి మొక్కలకు షెడ్ నెట్‌లను ఏర్పాటు చేయాలని జెడ్‌పీసీఈఓ సురేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్, దిర్శనపల్లి, బిక్కు మల్ల గ్రామాలలోని నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. నర్సరీ లోని మొక్కలను చనిపోకుండా చూసుకొని వాటిని సంరక్షించే భాధ్యత అధికారులదేనని నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, సర్పంచులు గుర్రం సత్యనారాయణ, బాదావత్ సావిత్రి, చక్రధర్, బొల్లెపల్లి అశోక్, ఎంపీడీఓ ఇందిర, ఏపీఓ శ్రీరాములు, పంచాయితీ కార్యదర్శులు తాళ్లపల్లి వెంకన్న, గంగరాజు, సత్యవతి, టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం అందజేత

నూతనకల్, మార్చి 25, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బింగి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎంపీటీసీ గాదుదుల రజిత లింగరాజు 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదుదల అవిలయ, ఇరుగు అంజయ్య, అనిల్, మల్లయ్య, సందీప్, వెంకటయ్య, రామస్వామి, అంజయ్య, అశోక్, లింగన్న, బాస్కర్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలలో అధిక పోషక విలువలు: సీడీపీఓ శ్రీజ

అర్వపల్లి, మార్చి 25, (ప్రభాతవార్త):



చిరుదాన్యాలలో అధిక పోషక విలువలు ఉంటాయని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీజ అన్నారు. అంగన్వాడీ పోషక పక్షోత్సవాలలో భాగంగా శనివారం జాజిరెడ్డిగూడెం అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా నిర్వహించిన కిషోర్ బాలిక కార్యక్రమంలో చిరుధాన్యాల అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోషక ఆహారాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ అనిత, ఆర్‌బిఎస్‌కే స్పందన, ప్రధానోపాధ్యాయులు తబిత, పంచాయితీ కార్యదర్శి నెహ్రూ నాయక్, ఏఎన్‌ఎంలు సైదమ్మ, శకుంతల , ఆశా కార్యకర్తలు పద్మ, నాగమ్మ, సైదమ్మ, ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు హేయమైన చర్య

అర్వపల్లి, మార్చి 25, (ప్రభాతవార్త):

ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై లోక్ సభ సభ్యత్వ అనర్హత వేటు హేయమైన చర్యని జాజిరెడ్డిగూడెం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కేశని రాహుల్ ఖండించారు. శనివారం అర్వపల్లిలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధికి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి బీజేపీ పార్టీ నాయకులు ఓర్వలేక సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. రాహుల్ గాంధీ బయపడే వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీని కుట్ర పూరిత చర్యలతో అక్రమ కేసులను బనాయించి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజామికం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది ఒక చీకటి రోజు అని పేర్కొన్నారు.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నిరంతర కృషి

## : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త

గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం, దాతల సహకారంతో పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ది సంక్షేమ పథకాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఆరెగూడెంలో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో రూ.3.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులు, ఆరెగూడెం, కాట్రేవు గ్రామాల మధ్యన వాగుపై వంతెన నిర్మాణం, ఆరెగూడెం నుంచి గొల్లగూడెం వరకు తారు రోడ్డు, చెరువు కత్వ పనులు, రూ.9.73 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను శనివారం దివీస్ డిజిఎం పెండ్యాల



సుధాకర్, సర్పంచు మునగాల ప్రభాకర్‌రెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జిల్లేడుచెల్క నుంచి జాతీయ రహదారి వరకు రూ. 89.22 లక్షల దివీస్ సహకారంతో చేపట్టిన తారు రోడ్డు పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలోని మూడో వార్డులో దివీస్ సహకారంతో చేపట్టిన అభివృద్ది పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలతో పాటు పరిశ్రమ యాజమాన్యాలు గ్రామాల అభివృద్దికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచులు బచ్చు రామకృష్ణ, ముద్దం సుమిత్ర, ఉప సర్పంచులు జాల మమత మల్లేశం, చందన, యాదయ్య, దివీస్ అధికారులు బికెకె.చౌదరి, సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, గోపి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# దివీస్ కాలుష్యంను అరికట్టాలని ఎమ్మెల్యేను అడ్డుకున్న ఆరెగూడెం ప్రజలు

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త



దివీస్ కాలుష్యంతో గ్రామాలు పూర్తిగా కాలుష్యపూరితంగా మారుతున్నాయని, దివీస్ కాలుష్యం నుంచి గ్రామాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆరెగూడెం పర్యటన నిమిత్తం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గ్రామస్తులు అడ్డుకున్నారు. కాలుష్య పరిశ్రమల నుంచి గ్రామాన్ని కాపాడాలని ప్లే కార్డులు పట్టుకుని ఎమ్మెల్యే కూసుకుంట్ల, దివీస్ డిజిఎం సుధాకర్‌ల కాన్వాయిని అడ్డుకుని నిరసన తెలిపారు. పరిశ్రమ మూలంగా గ్రామం పూర్తిగా నష్టపోయిందని, ప్రభుత్వం వెచ్చించే నిధులకు బదులు పరిశ్రమ నిధులతో అభివృద్ది పనులు చేపట్టడమేమిటని ఆరోపించారు. ఈ విషయంపై ఆందోళనకారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశ్రమ కాలుష్యం నుంచి గ్రామాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారు.

# నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త

నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, భువనగిరి రూరల్ సిఐ వెంకటయ్యలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో దొంగతనాల నివారణ, సైబర్ క్రైం, సిసి కెమరాల ఏర్పాటుపై మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి యర్కలి సుధాకర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



రాచమల్ల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిలా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తలు పాల్గొని సిసి కెమరాల ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ క్రైంను అరికట్టడం కోసం సిసి కెమరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రామాల్లో ప్రత్యేక చొరవతో సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల సమాచారం స్థానిక పోలీసులకు అందించాలన్నారు. బ్యాంకు అధికారులని అపరిచిత వ్యక్తులు ఏ సమాచారం అడిగినా ఇవ్వవద్దన్నారు. సైబర్ నేరాలను అరికట్టడం కోసం 1930కు డయల్ చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా సైబర్ క్రైంలను అరికట్టడం కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, సర్పంచులు తలబోయిన గణేష్ యాదవ్, బొర్ర సంతోష రమేష్, అరిగె సుదర్శన్, బక్కన్న బాలమణి దేవాదాస్, మొరిగాడి బాలమల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, యువజన సంఘాల ప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా నవగ్రహ నూతన రథప్రతిష్ట మహోత్సవాలు



బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త

బీబీనగర్ మండలంలోని బట్టుగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవాల సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన నవగ్రహ నూతన రథ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా శనివారం ఆలయంలో గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పల్లం రాంరెడ్డి, సర్పంచు మాధవి పురుషోత్తంరెడ్డి, ఉప సర్పంచు సంజీవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రామస్వామి నివాస్‌రెడ్డి, పాల్వాయి మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, శ్రీనివాస్, నాయకులు పాల్వాయి జనార్దన్‌రెడ్డి, రాములు, భాస్కర్‌రెడ్డి, భూపాల్, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పురోహితులు విజయ్‌కుమార్ శర్మ, శ్రీనివాస్ శర్మ తదితరులున్నారు.

# రాహుల్ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడం దురదుష్టకరం

## : టి.పిసిసి ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త


దేశంలో ప్రశ్నించే గొంతుకను అణచివేసే కుట్రలో భాగంగానే నేడు పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు చేయడం అని, నేడు చీకటి రోజు అని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు అన్నారు. ఆదాని, మోదీ చీకటి స్నేహంపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదాని కంపెనీల వ్యవహారంలో రాహుల్ లోక్‌సభలో కఠినంగా వ్యవహారించడంతో ప్రధాని మోదీకి కంటి మీద కునుకు లేకుండా పోయిందని, ఎటు పాలుపోని స్థితిలో లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడం దారుణమన్నారు. ఇక నుంచి ప్రజా క్షేత్రంలో బిజెపి మొండి వైఖరిని



ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం పాటుపడతామన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచు సుర్వి నర్సింహా, బోయ దేవేందర్, ఒరగంటి రాజేందర్, గోపాల్ తదితరులున్నారు.

# ప్రముఖ పురోహితులు, జ్యోతిష్య నిపుణులు రాజశేఖర్ శర్మకు సత్కారం


బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితులు, జ్యోతిష్య నిపుణులు రాజశేఖర శర్మకు శుక్రవారం రవీంద్ర భారతిలో ఘన సన్మానం నిర్వహించారు. జ్యోతిష్య, వాస్తు శాస్త్రాల్లో తన నైపుణ్యంతో ఎంతో మంది ప్రజల సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, సమాజహితం కోసం పాటుపడుతున్నందున, ఉగాది పురస్కారాల్లో భాగంగా ఆయనకు సన్మానం చేశారు. జ్యోతిష్య, వాస్తు సామ్రాట్ అనే బిరుదుతో రాజశేఖర శర్మకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య శాస్త్ర నిపుణులు వేణుగోపాలచారి, దైవజ్ఞశర్మ, శివనర్సింహ్మాన్ స్వామి, కేవిఆర్ శాస్త్రి తదితరులున్నారు.

# అకాల వర్షంకు దెబ్బతిన్న రేకుల ఇండ్లు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 25 ప్రభాతవార్త





సంస్థాన్‌నారాయణపురంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వడగళ్ల వర్షంతో అపార నష్టం వాటిల్లింది. ఈదురు గాలులతో కూడిన వర్షంతో తుంబావితండాలో కాట్రోత్ దేవి, నోమయుల జంగయ్యలకు చెందిన రేకుల ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం స్పందించి ధ్వంసమైన ఇండ్లకు పరిహారం అందించి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టి అందించాలన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఘన సత్కారం

బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఫార్మసిస్టు వీరారెడ్డి, డా॥ప్రవీణ్‌లకు రగామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రముఖులు శనివారం ఘనంగా సన్మానించారు. కరోనా సమయంలో వారు ప్రజలకు అందించిన సేవలను ఈ సందర్బంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం చందా రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అలివేలు, డా॥ఇందిరా, వైద్య సిబ్బంది, గ్రామ ప్రముఖులు తదితరులున్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం

చిట్యాల, మార్చి 25 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సూపర్‌వైజర్ రాజు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలలకు చిరుధాన్యాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. పొట్టు ఉన్న చిరుధాన్యాలు ప్రతినిత్యం మనం తీసుకునే ఆహార పదార్థాలలో ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యం మెరుగుపర్చుకోవచ్చని తెలిపారు. పరన్, నువ్వులు అధికంగా తీసుకుని రోగ నిరోధకశక్తిని పెంచుకోవాలని సూచించారు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వందిరి గీత రమేష్, జడల పూలమ్మ, చిన్న మల్లయ్యయాదవ్, సిలివేరు మౌనిక శేఖర్, ఉపాధ్యాయులు మధుమతి, అంగన్‌వాడీ టీచర్లు అపర్ణ, అరుణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, పుష్పవతి, వరమ్మ, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలలు ఉన్నారు.

## ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

చిట్యాల, మార్చి 25 ప్రభాతవార్త

భారత్ జోడో యాత్ర కార్యక్రమంతో ప్రజల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణను ఓర్వలేక ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కందటి రమేష్‌రెడ్డి, నీలకంఠం లింగస్వామి, బోయపల్లి వెంకటేష్‌గౌడ్, గంగాపురం గణేష్, ముప్పు ముత్తిరెడ్డి, బోడ శ్రీనివాసులు, దాముసూరు సైదులు, చొల్లేటి శ్రీకాంత్, జగదీష్‌గౌడ్, నరేష్, మేడబోయిన శ్రీనివాస్, ఒర్సు శ్రీనివాస్, కర్ర శంకర్, నూతి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల లింగస్వామి, ఈర్ల మల్లయ్య, పాకాల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ. 10 వేలు చొప్పున పంపించిన ఆర్థిక నగదును ట్రస్టు సభ్యులు శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, మర్రి రమేష్, బోయ స్వామి, జాల రమేష్, బోయ చిన్నస్వామి, ఊడుగు పాండు, నడింపల్లి గోపాల్, వేముల లింగయ్య, మందుగుల నర్సింహ, మర్రి అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

చిట్యాల రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు పరీక్షలకు కావాల్సిన పరీక్ష ప్యాడ్లు, జ్యామెట్రీ బాక్సులు, పెన్నులు, స్కేల్స్, పెన్సిళ్ల వంటి సామాగ్రిని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని వారు సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగాచారి, మేనేజర్ నాగేశ్వరరావు, ప్రాజెక్టు అధికారి గోర ఒట్ల శ్రీనివాస్, జీఎంఆర్ ప్రతినిధులు సంతోష్, భానుప్రసాద్, రామకృష్ణ, సాంబశివ, సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత ఖండ

చిట్యాల, మార్చి 25 ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకుడు, అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ప్రతి ఒక్కరు ఖండించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ ఒక ప్రకటనల ద్వారా తెలిపారు. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎండగడుతూ చేపట్టిన భారత్ జోడో యాత్రకు వస్తున్న ప్రజాధరణను చూడలేక కేంద్రం అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. అక్రమ కేసులతో అణగదొక్కలేరని హెచ్చరించారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, మార్చి 25 ప్రభాతవార్త

పట్టణంలోని సర్వే నెంబర్ 651 ప్రభుత్వ భూమిని శనివారం సర్వే చేసిన సర్వే, రెవిన్యూ అధికారులు పారదర్శకంగా ఉన్నత అధికారులకు నివేదికను ఇవ్వడంతో పాటు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. 2019లో కూడా అధికారులు ఇలాగే సర్వే చేసి సుమారు రెండు ఎకరాలకు పైచిలుకు భూమి ఆక్రమణకు గురైందని అప్పట్లో అధికారులు చెప్పి విషయాలు పత్రికల్లో వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. గత ఆరు సంవత్సరాలుగా సర్వే నెంబర్ 651లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ భూమి పేదలకు ఇండ్ల స్థలాలుగా అమ్మిన విషయాన్ని అధికారులు విచారణ చేసి గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ నేత సంజయ్‌దాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఇప్పటికే మంత్రి కెటిఆర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేసినట్లు ఆయన తెలిపారు.

## రాహుల్ గాంధీ పై అనర్హత వేటు అప్రజాస్వామికం

చిట్యాల రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు వచ్చిన విశేష ప్రజాధారణను చేసి ఓర్వలేకనే కక్షపూరితంగా కేంద్ర ప్రభుత్వం ఆయనపై అనర్హత వేటు వేయడం, జైలు శిక్ష విధించడం అప్రజాస్వామికమని మధుయాష్కీ యువసేన రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల మల్లేశంగౌడ్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రధాని నరేంద్ర మోదీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం కేంద్ర ప్రభుత్వ దురహంకారానికి నిదర్శనమన్నారు. దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలు కొనసాగుతుందన్నారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ వైపు చూస్తున్నారని రానున్న రోజుల్లో బిజెపికి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

చిట్యాల రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

పరిశుభ్రత పాటించి పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు సూచించారు. శనివారం మండలం లోని నేరడ, వెలిమినేడు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. పోషకాహారం విలువలు తెలుపుతూ వాటి ప్రాధాన్యతను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. వెలిమినేడులో గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయురాలు రవీణ, ఎఎన్ఎం విజయ, అంగన్‌వాడీ టీచర్లు అలివేలు మంగమ్మ, సుజాత, నాగరాణి, అండాలు, ధనలక్ష్మి, ఆయాలు లక్ష్మమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల వైద్యానికి సీఎం సహాయనిధి అండ

చిట్యాల రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పెంబళ్ల వేణుప్రసాద్‌కు రూ. 56 వేలు, బోయగుబ్బ గ్రామానికి చెందిన లలితమ్మకు రూ. 34 వేలు విలువ గల చెక్కులను సీఎం సహాయనిధి నుండి మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఉరుమడ్లలోని తన స్వగృహంలో ఆయన లబ్దిదారులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న తుంగతుర్తి సంత వేలం పాట

తుంగతుర్తి, మార్చి 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంత వేలం పాటను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు గ్రామపంచాయితీ కార్యదర్శి భీమారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటను గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సంత, తైబజార్ కోసం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ.1 లక్ష నగదు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, ఎట్టి పరిస్థితిలోను 11 గంటలు దాటితే పాటదారులకు అనుమతి ఇవ్వమని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్: ఎమ్మెల్యే

ఆలేరు, మార్చి 25, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల కోసమే ప్రజా దర్బార్ అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మున్సిపాలిటీలో ప్రతి శనివారం జరిగే ప్రజా దర్బార్‌కు హాజరై అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపుతూ తది త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, మొరిగాడి వెంకటేష్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, ఎండీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం తహశీల్దార్ శ్రీనివాస్ రాజు యాదగిరిగుట్టకు బదిలీ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 25 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రాజ్ శనివారం యాదగిరిగుట్టకు బదిలీ అయ్యారు. నారాయనపురం డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న పల్లవిరెడ్డికి ఇంచార్జీ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## సీసీ రోడ్లు పనులను ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో ఎస్‌డిఎఫ్ పథకం ద్వారా మంజూరైన రూ.25లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులను శనివారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, గ్రామసర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, వార్డు సభ్యులు సోమోల వెంకటేష్, ఆకుల సతీష్, లింగయ్య, రేష్మ, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, యాకూబ్, బోయిని సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ వైకరిపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

వలిగొండ ప్రభాతవార్త:



మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వంపై అనరహత వేటు వేయడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు మోడీ వైకరిపై మండిపడ్డారు. మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి భువనగిరి, నల్లగొండ రహదారి స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీని కావాలనే బీజేపీ ప్రభుత్వం అరహత వేటు వేసిందని దుయ్యబట్టారు. అరాచక మతతత్వ బీజేపీకి ప్రజలే బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్, పాపిరెడ్డి , నాయకులు రవి, బత్తిని సహదేవ్, బద్దం సంజీవరెడ్డి, శేఖర్, ఆయిటిపాముల కుమార్, కొండూరు సాయి, పల్లెర్ల సుధాకర్, దయ్యాల వీరస్వామి, గోసుకొండ దనంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

*హుజూర్‌నగర్ మార్చి 25 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే ఇంటింటికి సిపిఐ పై హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నియంతృత్వ బిజెపి ఫాసిస్ట్ విధానాలను ఎండగడుతూనే స్థానిక సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని తెలంగాణకు రావలసిన అంశాలపై ప్రజల మద్దతుతో కేంద్రంపై ఉద్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14నుండి మే 15 వరకు సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజెపికో హటావో...దేశ్‌కీ బచావో ..ఇంటింటికి సిపిఐ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కెవిఎన్.మూర్తి, దొంతగాని సత్యనారాయణ, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, పశ్య వెంకటరెడ్డి, జడ వెంకన్న, మామిడి నర్సయ్య, కుమ్మరికుంట్ల నాగేశ్వరరావు, కుడితొట్టి స్వామిలు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రక్తహీనతపై అవగాహన

*అడవిదేవులపల్లి మార్చి 25 ప్రభాతవార్త*

మండల పరిధిలో ఉన్న అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడలో భాగంగా రక్తహీనత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో కెజిబివి పాఠశాల, కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ కిశోర బాలికలలో ఎక్కువగా ఎనిమియా లోపంతో బాధ పడుతున్నట్లు గుర్తించామన్నారు. మిల్లెట్స్ వలన ఎర్ర రక్తకణాలు తక్కువ కావడం, ఎర్ర రక్త కణాలలో తగినంత హిమోగ్లోబిన్ లేకపోవడాన్ని



నివారిస్తుందని, చిరుధాన్యాలైన సద్దలు, పెసళ్లు, శెనగవంటి మొలకెత్తే ధాన్యాలు స్వీకరించడం వలన కిశోరబాలికలలో పీచు పదార్థాలు ,మెగ్నీషియం ఉండటం వల న రక్త హీనత తగ్గడానికి సహాయపడుతుందని వివరించారు. నాటి కిశోర బాలికలే రాబోయే ముందు తరాలకు కా బోయే తల్లులు కాబట్టి, ఆరోగ్యవంతమైన బిడ్డలను ప్రపంచానికి అందజేస్తారు కావున కిశోర బాలికలు ఎక్కువగా ఐరన్, కాల్షియం పుష్కలంగా లభించే ఆహార పదార్థాలతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, బెల్లం ఎక్కువగా ఆహారంగా తీసుకోవాలని కోరారు. మన గ్రామంలో ఏఎన్ఎంలు ఇచ్చే ఐరన్ మాత్రలు, సిరప్‌లు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని వివరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గర్భిణీ స్త్రీలు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం చేస్తున్న రాస్తారోకోలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని పార్లమెంట్‌లో వేటు వేయడం ఇది మోడీ ప్రభుత్వానికి దురాహంకారంగా యావత్ భారత దేశం చూస్తుందని తెలిపారు. భారతదేశానికి దురాహంకారంగా యావత్ భారతదేశం చూస్తుం దని తెలిపారు. భారతదేశానికి ఈ ఘటన చీకటి రోజుగా తెలంగాణ ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రజలందరూ భావిస్తున్నారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, మోహన్ మబాబు, ప్రతిభ రాజేష్, మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సొన్నాయిల రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అసద్, ఓబిసి జిల్లా కార్యదర్శి పవన్‌రాజ్, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, నాయకులు శేఖర్‌రెడ్డి, రాములు నాయక్, సురేందర్, బొత్త రాములు, రాజిరెడ్డి, ఆకుల సతీష్‌కుమార్, పశువుల సత్యనారాయణ, బాల మల్లు తదితరులు పాల్గొన్నారు.

# వీవీబీ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కోటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### -వివిబి రెడ్డి భార్యకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ I ఉద్యోగం ఇవ్వాలి

*బొమ్మలరామారం, ప్రభాతవార్త ::*

అరుణాచల్ ప్రదేశ్‌లో భారత రక్షణ దళ లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి కుటుంబాన్ని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి శనివారం పరామర్శించారు. అనం తరం ఆయన పాత్రి కేయులతో మాట్లాడుతూ .. దేశ సేవలో



అకాల మరణం ఎంతో బాధ కలిగించిందని ఆయన అన్నారు. వీవీబీ రెడ్డి భార్య కూడా వీవీబీ రెడ్డి భార్య కూడా దేశ సేవలో అకాల మరణం పొందడం ఎంతో గౌరవం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీవీబీ రెడ్డి గ్రూప్ 1 ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. వీవీబీ రెడ్డి విగ్రహం తన సొంత ఖర్చులతో నిర్మిస్తామని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల నిరసన

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమని, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నల్ల రిబ్బండ్లతో నిరసన తెలిపిన సందర్భంగా ఆయన మాట్లా



డుతూ.. అదానీ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే రాహుల్‌పై వేటు వేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు కోట సురేష్, ఒర్సు బిక్షపతి, బండారి శ్రీను, భూక్యా రమేష్ నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వివిబి రెడ్డి కుటుంబాన్నికి ప్రభుత్వంగా అండగా ఉంటుంది

*బొమ్మలరామరం ప్రభాతవార్త:*



ఆర్మీ రక్షణ సేవలో పనిచేస్తున్న వివిబి రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్‌లో ఉన్న సూర్య ఫంక్షన్ హాల్‌లో దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శిం ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్మర సుధీర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యకులు పోలగాని వెంకటేష్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ గుద బాల నరసింహ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి గుర్రాల లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీకాంత్ గౌడ్, బోనంపురం మల్లేష్, మైలాపురం రామకృష్ణ, ఉపసర్పంచ్ జూపల్లి భరత్, సర్పంచులు కురుగుల దామోదర్ గౌడ్, పూడూరి నవీన్ గౌడ్, మెడబోయిన గణేష్, ఉప సర్పంచ్, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు


*గుండాల ప్రభాతవార్త:*



రాహుల్ గాంధీ అనరహత వేటు నిరసిస్తూ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజారత్నం మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ చట్ట సభలో ప్రజా సమస్యలపై గళం విప్పకుండా చేయడంలో భాగంగానే రాహుల్ గాంధీపై వేటు వేశారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తుమ్మ డేన్సిన్‌రెడ్డి, ఏలూరి రాంరెడ్డి, ఎంపీటీసీలు కొర్న నరేష్, కెమిడి అనిత రవికుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాగాని నారాయణ, నాయకులు ఉట్ల బిక్షం, బత్తిని స్వామి, పాలడుగు చిన్న ఐలయ్య, డాక్టర్ పొడిచెట్టి వెంకన్న, అన్నేపర్తి యాదగిరి, మద్దెపురం పరశురాములు, అత్తి సత్తయ్య, ఆకుల ఉదయ్, లింగాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన బడే బాలయ్యకు రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా ఆ చెక్కుఇ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజ సంక్షేమం కోసం కృషి చేస్తుందని, అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అనారోగ్యానికి గురైన బాధితులకు ప్రభుత్వ సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ చెక్కులను అందిస్తున్నారని, దీని ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్దిపొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగిళ్ల స్వప్న రాంరెడ్డి, ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగిళ్ల సుధాకర్‌రెడ్డి, నాయకులు మందాడి మహేందర్‌రెడ్డి, మందాడి జంగారెడ్డి, చప్పిడి బాలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

కోదాడ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త



సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, సీఎం కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనంతగిరి మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుండి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, కొత్త, పాత తేడా లేకుండా అందరినీ సమానంగా చూసే పార్టీ ఒక్క బిఆర్ఎస్ మాత్రమేనన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ నాయకత్వంలో అందరూ పని చేయాలన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కోదాడ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసానన్నారు. పార్టీలో చేసిన కార్యకర్తలంతా క్రమశిక్షణ, నిబద్ధతతో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నకిరేకంటి సుందర్‌రావు, పాలక శ్రీను, బడేసాబ్, రత్తమ్మ, దారెల్లి పద్మ, అశోక్, వెంకటి, షేక్ అహ్మద్, వెంకట రమణయ్య, కొత్తపల్లి వెంకయ్య, వేరే ఉపేందర్, దార్ల వీరమ్మ, బోడ కృష్ణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపిటిసి బాబు, నాయకులు పున్నయ్య, నాగేశ్వరరావు, పల్లపు శ్రీను, గ్రామశాఖ అధ్యక్షుడు చార్లెస్, నాయకులు ఉన్నారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటు హేయమైన చర్య

కోదాడ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త



రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రాహుల్‌గాంధీకి శిక్ష విధిస్తూ ఇచ్చిన తీరు ్పను, లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి వ్యతిరేకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే కక్షగట్టి రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేశారని, ప్రశ్నించే గొంతుకలను భాజపా ప్రభుత్వం అణచివేస్తుందన్నారు. అధికారం కోసం భారతదేశాన్ని కుల, మతాల పేరిట చీల్చే ప్రయత్నం చేస్తుంటే భారత జాతిని ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని, ఆయన వెంట యావత్ భారతదేశం, ప్రజలు అండగా ఉంటారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, ఆవుదొడ్డి ధన మూర్తి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, కందుల కోటేశ్వరరావు, నిరంజన్‌రెడ్డి, డేగ శ్రీధర్, కాంపాటి శ్రీను, బాగ్దాద్, బాజాన్, రజనీకాంత్, మాతంగి బసవయ్య, గులాం ఎస్దాని, ఖాజాగౌడ్, దాదావలి, బాబా, దావల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

కోదాడ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త



మండల మండలం ఆకుపాముల వద్ద రోడ్డు ప్రమాదంలో కూలీలు మృతి చెందడం అత్యంత విషాదకరమైన సంఘటన అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి మట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వంతో మాట్లాడి ఆదకుంటామన్నారు. కూలీ చేసి బతుకుతున్న మహిళలు మృతి చెందడం అత్యంత భాదాకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్సను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆయన హుటాహుటిన కోదాడ వైద్యశాలకు చేరుకున్నారు. పోసు ్టమార్టం వంటి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేసి మృతదేహాలను బంధువులకు అప్పగించాలని వైద్యులను ఆదేశించారు

## చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన

నడిగూడెం, మార్చి 25 ప్రభాతవార్త



పోషణ అభియాన్ పోషణ మాసంలో భాగంగా మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. పోష కాహారాన్ని తీసుకున్నప్పుడే బాలలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిశుభ్రత పద్ధతులను వివరించారు. ప్రతి ఒక్కరు పోషకాహారం ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ర్యాలీ చేపట్టారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిని ్సపాల్స్ రవికృష్ణ, రేణుక, సిరిపురం ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, అంగన్‌వాడీ టీచర్లు శకుంతల, కొండలమ ్మ, విజయకుమారి, నిర్మల, శ్రీలక్ష్మి, శైలజ, ఉమ, అరుణమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

అనంతగిరి, మార్చి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని అమీనాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అనంతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కొల్లు రామతులసి శనివారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. ప్యాడ్‌లు, పెన్నులతో పాటు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు ఉన్నతమైన పేరు తీసుకురావాలని కోరారు. మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని భవిష్యత్‌లో పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రామతులసిని అభినందించారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

కోదాడ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేవ్ సాయిల్ అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత అన్నారు. పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కల్పించాలని, ప్లాసిక్, రసాయనిక ఎరువుల వినియోగం ఎక్కువ కావడం వల్ల భూసారం తగ్గిపోయి తద్వారా పంట దిగుబడులు తగ్గడమే కాకుండా భూప్రకంపనలు, భూకంపాలు వంటి విపత్కర పరిస్థితులు వస్తున్నాయని, పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను వినియోగించకుండా అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. సేంద్రీయ వ్యవసాయమే అందుకు మార్గమని రైతులను, ప్రజలను ఈ విషయంలో చైతన్యవంతులను చేయాలని, పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలని భావితరాలకు భవిష్యత్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ వెంపటి పద్మ మధుసూదన్, ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఎస్‌బిఐ మేనేజర్ దినేష్‌కుమార్, సేవ్ సాయిల్ నిర్వాహకులు శరత్, శెట్టి సూర్యప్రకాష్‌నాయుడు, సాయిశ్రీ, వర్ష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మునగాల, మార్చి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకుపాముల శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై పనులు చేస్తున్న కూలీల ట్రాక్టర్‌ను లారీ ఢీకొట్టగా ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా చికిత్స పొందుతూ మరో మహిళ మృతి చెందారని, మరణించిన వారికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన వ్యక్తులను హైవే నిర్వహణ సంస్థ జిఎంఆర్ డివైడర్స్‌పై ఉఉన్న మొక్కల సంరక్షణ నిమిత్తం రోజు వారీ కూలీలుగా నియమించుకుని పనులు చేయిసు ్తన్నారని, ఈ నేపథ్యంలో శనివారం డివైవర్‌ల పక్కన పనులు చేస్తుండగా కూలీలను ట్రాక్టర్‌తో సహా విజయవాడ వైపు వెళ్తున్న లారీ వెనుక నుండి బలంగా ఢీకొట్టిందని, ఈ ఘటనలో నేలమర్రి వినోద అక్కడికక్కడే మృతి చెందగా ట్రాక్టర్ డ్రైవర్, మరో ఇద్దరు కూలీలు తీవ్రంగా గాయపడ్డారని వారిలో మరో కూలీ ధనమ్మ కూడా మృతి చెందిందన్నారు. కూలీలకు జిఎంఆర్ సంస్థ సరైన రక్షణ చర్యలు తీసుకోలేదని, సేఫ్టీ గైడ్‌లైన్స్ పాటించలేదన్నారు. సదరు జిఎంఆర్ సంస్థ కూలీల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని భాదితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, వ్యకాస మండల నాయకులు మామిడి చినరామయ్య ఉన్నారు.

## జనచైతన్య యాత్రకు టిడిపి సంఘీభావం

కోదాడ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో చేపడుతున్న జనచైతన్య యాత్ర శనివారం కోదాడకు చేరింది. కాగా యాత్రకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరి సూర్యంలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీను, మైనార్టీ నాయకులు హబీబ్, ఉన్నం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 25:*

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ 6వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ 75 లక్షల రూపాయల నిధులతో డైవర్షన్ కెనాల్ నుంచి వైకుంఠధామం వరకు నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి యావత్తు దేశం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సి పాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు యడవల్లి మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు



సుధారాణిరాజారమేష్‌యాదవ్, అన్నెపాక శ్రీను, నల్లబోతు వెంకటయ్య, మున్సి పాల్ కమిషనర్ వీరారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, చాపల సైదులు, రిక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా జన చైతన్య యాత్ర

*నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్యయాత్రలు నిర్వహిస్తు న్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పోలిశెట్టి యాదగిరిరావు అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్లలో ఈనెల 26న సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్యయాత్ర విజయవంతంకోసం కరపత్రాల ద్వా రా ప్రచారం, ఎర్రతోరణాల అలంకరణ చేసిన సందర్భంగా మాట్లాడుతూ మోడీ, అమిత్‌షాల కార్పొరేట్ విధానాల కు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సిపిఎంపార్టీ అఖిల భా రత కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17నుండి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్యయాత్రలు కార్మిక, కర్షక, రైతు, నిరుద్యోగులు, మేధావులు, లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా వంటనూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు రెండు, మూడు రెట్లు పెంచుతూ పేదవాని నడ్డివిరుస్తుందని ఆందోళన వ్యక్తం



చేశారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని అంబానీకి, ఆదానికి కట్టబెడుతూ 23కోట్ల మందిని నిరుపేదలుగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు కొదమగుండ్ల నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సిపిఎం నాయకులు కుంకు తిరుపతయ్య, ఆనగంటి మీనయ్య, నీలా రామూ ర్తి, శ్రీనివాసరావు, ఎడ్ల సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల పందేల పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

*తిరుమలగిరి సాగర్, మార్చి 25, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని యల్లాపురంతండాలో వెలసిన శ్రీశ్రీమేరమ్మ తల్లి జాతర సందర్భంగా మండల స్థాయి ఎద్దుల పందేల పోటీలను శనివారం ఎంపీపీ అంగోత్ భగవాన్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దుల పందేల పోటీలు ప్రజాభిష్టం మేరకే నిర్వహిస్తున్నామన్నారు. జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్యం రంజిత్‌యాదవ్, సర్పంచ్ బిచ్చనాయక్, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ హరినాయక్, మాజీ సర్పంచ్ రవినాయక్, మాజీ ఎంపీటీసీ దేవునాయక్, బీమ్లానాయక్, మంజీనాయక్, సర్మన్‌నాయక్,



శంకర్‌నాయక్, లాలూనాయక్, బాలునాయక్, తావునాయక్, కృష్ణానాయక్, మునినాయక్, హన్మంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పని చేయాలి

## ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

*నల్లగొండ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త*

కోర్టు కేసుల్లో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మం పెరుగుతుందని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించిన పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టులో పెండింగ్ కేసులపై వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కేసుల్లో నిందితులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పనిచేయాలని, కోర్టు అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. కేసు ట్రయల్స్‌లో సిడిలు నమోదు చేసుకోవాలన్నారు.



బాధితులకు, సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్పీ రమేష్, సిఐ రాఘవులు, ఐటి సెల్ సుదర్శన్‌చారి, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలపై బాలికలకు అవగాహన సదస్సు

*తిరుమలగిరి సాగర్, మార్చి 25, ప్రభాతవార్త:*



తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలోని కిషోర బాలికలకు, పోషణ పక్వాడలో భాగంగా కస్తూరిబా పాఠశాలలో బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్ఓ శ్వేత మాట్లాడుతూ మిలెట్స్ వల్ల ఎర్ర రక్తకణాలు తక్కువ కావడం, అదేవిధంగా ఎర్ర రక్తకణాలలో తగినంత హిమోగ్లోబిన్ లేకపోవడాన్ని నివారిస్తుందన్నారు. చిరు ధాన్యాలు సజ్జలు, పెసర్లు, శనగ వంటి మొలకెత్తే ధాన్యాలు తినడం వల్ల కిషోర బాలికల్లో పీచు పదార్థాలు మెగ్నీషియం ఎక్కువగా ఉండడం కారణంగా రక్తహీనత తలెత్తకుండా ఉండేందుకు సహాయ పడుతుందని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మీన, విమల, అంగన్‌వాడీ టీచర్లు రమణ, పుష్ప, ర్యూస్లీ, బాలికలు తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

*నాగారం 25 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల రమేష్‌చంద్ర తండ్రి ఈదుల నర్సయ్య(బక్కయ్య) అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆకుల బుచ్చిబాబు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్, నాగారం వమండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యెలమకంటి సోమయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ యానాల ఇంద్రసేనరెడ్డి, వెంకటభిక్షం, వెంకట్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, సాయికుమార్, వలీ, హుస్సేన్, అక్బర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికం

*నాగారం 25 ప్రభాతవార్త*

ఏఐసిసి మాజీ అధ్యక్షులు వయనాడ్ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉన్న ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందని అన్నారు. అదానీ, అంబానీలను కాపాడుకోవడం కోసం రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు దోషులని కోర్టు తీర్పు ఇచ్చిన మూడు నెలల తర్వాత అనర్హత వేటు వేయాలని భారత రాజ్యాంగంలో రాసి ఉందని అన్నారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్దంగా అనర్హత వేటు వేయడాన్ని దేశ ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రజలు ఆయన వెంట ఉండాలని పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీ అనర్హత వేటు పట్ల ఖండన

*నల్లగొండ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త*

ఏఐసీసీ నేత, ఎంపి రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశానికి ఇది చీకటి రోజు అని అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో ప్రజల నుండి వచ్చిన విశేష స్పందనను జీర్ణించుకోలేక రాజకీయంగా అడ్డుకోవడం కోసం రెండేళ్ల శిక్ష, అనర్హత వేటు వేసిందని ధ్వజమెత్తారు. మానభంగాలు, ఆర్థిక దోపిడిలో చేసే వారిని వదిలి రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దీనిపై బిజెపి వ్యతిరేకశక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీకి జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. రాహుల్ సంఘటనపై దేశవ్యాప్తంగా సంఘీభావం తెలుపుతున్నారన్నారు.

## యోగా, ధ్యానంలకు ప్రాదాన్యత ఇవ్వాలి

మేళ్ళచెరువు మార్చి 25 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండ స్ట్రీయస్ మహిసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో గల ఆడిటోరియంలో శనివారం హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ శ్రీరామచంద్రమిషన్ కేంద్ర సాంస్ కృతికశాఖ సౌజన్యంతో యోగా మహోత్సవ కార క్రమాలనుజ్యోతి ప్రజ్వలనతో లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ అనూరాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ యోగ, ధ్యానం, ప్రాణాయామం వలన మంచి ఆరోగ్యం, మంచిప్రశాంతత భిస్తుందని ప్రతి ఒక రు యోగాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.



ఈ కార్య క్రమంలో మౌనిక, లక్ష్మి, ప్రసన్న, శాంతి, వరలక్ష్మి, రాధాకృష్ణ, వరప్రసాద్‌తోపాటు కాలనీలోగల మహిళలంతా పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసిన చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని 13వ వార్డుకు చెందిన బరిగెల మల్లేశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగానేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ , నక్క గిరి, గంట సైదులు, కొమరాజు వెంకట్, రూపాని ఉదయ్, పి.శ్రీకాంత్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి గుడికి రూ.5లక్షలు విరాళం

నేరేడుచర్లరూరల్ మార్చి 25 ప్రభాతవార్త

నేరేడుచర్లమండలంలోని దిర్శించర్ల గ్రామంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారి దేవాలయానికి రూ. 5లక్షలు దేవాలయ అభివృద్ధికి ఆచార్య ఫౌండేషన్ అధినేత డాక్టర్ తంగెళ్లపల్లి విద్యాసాగర్ అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తునికిపాటి మల్లాచారి, సలహాదారు జగన్నాధచారి, కోశాధికారి మండరోజు సతీష్, ప్రధాన కార్యదర్శి తుంగతుర్తి జానకి రామాచారి, కోశాధికారి ఉద్దోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## దిర్శించర్లలో జాతీయ పోషన్ పక్వాడ్

నేరేడుచర్లరూరల్ మార్చి 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ టీచర్లు ఎలిజబెత్, వీరవెల్లి చంద్రకళ, తునికిపాటి వెంకటరమణ, ఏఎన్ఎం జానమ్మ, ఆశాల సహాకారంతో విద్యార్థినిలకు జాతీయ పోషన్ పక్వాడ్ 5వ విడత కార్య క్రమంలో హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులను జడ్పిటిసి రాపోలు నర్సయ్య, సర్పంచ్ మాగంటి మాధవిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనానికి ఆకుకూరల పంపిణీ

నేరేడుచర్లరూరల్ మార్చి 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల ఉన్నత ప్రాదమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి శ్రీశ్రీనివాస ఎడు కేషన్ ఫౌండేషన్ ఆర్గానిక్ కూరగాయలను అందించారు. మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని విద్యార్థుల కు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చిలకరాజు శ్రీను, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్టమాధవి, శ్రీనివాసరావు, వాసికర్ల జయమ్మ, గోవిందమ్మ, యాదమ్మ, దుర్గమ్మ, యాకమ్మ తదితరులు పాల్గొ న్నారు.

## చిన్నారులకు పరిశుభ్రత నేర్పాలి

మేళ్ళచెరువు మార్చి 25 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాల సారధ్యంలో చిన్నారులందరికీ చేతుల పరిశుభ్రత, శారీరక పరిశుభ్రతను నేర్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సూర క్రకళ మాట్లాడుతూ చిన్నారులకు పరిశుభ్రతను శ్రద్ధగా నేరా ్పలని, పరిశుభ్రత పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారపురెడ్డి, ఉల్లి ప్రియాంక, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, బాల బాలికలు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని రహదారిపై భోజనాలు

నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలీ పరిధిలో ప్రభుత్వస్థలంలో నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టినదీక్ష శనివారం 27వరోజు రహదారిపై భోజనాలు చేస్తూ నిరసన వ్యక్త ం చేశారు. ఈ దీక్షకు తెలంగాణ విద్యావం తుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి నాగయ్య మద్దతు తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ నేరేడుచర్లలో ని 243, 244, 250, 253, 258, 497 సర్వేనెం.గల ప్రభుత్వ భూమి ఇండ్ల స్థలాలకు కేటాయించి పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, వాసా కరుణాకర్,సయ్యద్ హుస్సేన్, తాళ్లూరి లక్ష్మయ్య, కుమ్మరి లక్ష్మమ్మ, రంగయ్య, కతీజా, రహమాన్‌బేగం , ఉపేంద్ర తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

నేరేడుచర్లటౌన్ మార్చి 25 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమంలో డాక్టర్ ఆరిఫ్ ఆధ్వర్యంలో బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆరీఫ్, ఎల్.శ్రీనివాసరావులు మాటా ్లడుతూ విద్యార్థులు ప్రతి నిత్యం మంచి పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే రక్తహీనత రాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, ఫార్మసిస్ట్ నాగరాజు, ఏఎన్ఎంలు వరలక్ష్మి, సునిత తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడా కార్యక్రమం


హాలియా, ప్రభాతవార్త, మార్చి 25:



ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధి 8వ వార్డు అనుముల తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, సూపర్‌వైజర్ రమాదేవిలు స్థానికంగా దొరికిపే జొన్నలు, రాగులు, సజ్జలు, నువ్వులు, చిరుధాన్యాలు గురించి, అవి తీసుకోవడం వల్ల ఫైబర్ ఐరన్ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి రక్తహీనతకు గురికాకుండా ఉంటారని తెలియజేశారు. చిరుధన్యాలు, పండ్లు, కూరగాయాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, దీని వల్ల ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ పెట్టుకొని ఆకుకూరలు, కూరగాయలు, ఔషధ మొక్కలు పెరటితోటలో పెంచుకోవాలని మందు లేకుండా పండించుకొని తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అలాగే పరిశుభ్రమైన తాగునీరు, హ్యాండ్ వాస్ గురించి తల్లులకు తెలియజేశారు. అనంతరం తల్లులు, పిల్లలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏడబ్ల్యుటీఎస్ సుజాత, కవిత, పద్మ, మమత, మంజుల, ఏఎన్ఎమ్, ఆశాలు నాగేంద్ర, విజయ, మోతీలాల్, 7వ వార్డు కౌన్సిలర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్ రావు ఠాక్రేని కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 25:



గాంధీ భవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రేని హాలియా మున్సిపాలిటీకి చెందిన నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజారమేష్‌యాదవ్ కలిశారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లాలో ఇటీవల యువజన కాంగ్రెస్ చేసిన కార్యక్రమాలను చూసి రాజారమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 25:



దళితులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి అన్నారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత చైతన్య గ్రామీణ సభలను అనుముల మండలంలోని రామడుగు గ్రామంలో శనివా నిర్వహించారు. ఈసదర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల 14వ తేదిని అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ జీవితానికి సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దళిత యువకులు అన్ని రంగాలలో అభివృద్ధి అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్, ఉప్పరి వృద్వీ, గద్దం కొండల్, రవి, రాంబాబు, కళ్యాణ్, రావులపాటి శివ, శ్రీరామ్, అదిముల శివ, అడుపు చంటి, గద్దం కొండల్, చరణ్, నర్సి ంహా తదితరులు పాల్గొన్నారు.

# జీవన శైలి మార్పుతో రోగాల నివారణ

కట్టంగూర్, మార్చి 25 (ప్రభాతవార్త)

జీవనశైలి మార్పుతో ఎన్నో రోగాలను నివారించవచ్చని భారతదేశంలో ఆయుర్వేదం, యునాని వైద్యం ప్రాచీనమైనవని గ్రామీణులు ఈ వైద్య విధానం ద్వారా శరీర రోగనిరోధక శక్తిని పెంచుకున్నారని మండల ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ ఆయాశా సిద్ధిఖా అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లోని విద్యార్థిని విద్యార్థులకు ఆయుష్ శాఖా తరపున రోగనిరోధక శక్తిని పెంపొందించే ఔషధాలను, పౌష్టికాహారమైన రాగి లడ్డును ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయుర్వేద యునాని వైద్య విధానం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థిని విద్యార్థులు నిత్య జీవితంలో చేయవలసిన





కార్యక్రమాలు పాటించవలసిన ఆరోగ్య సూత్రములు, యోగ తదితర అంశాల గురించిన కరదీపికను ఆవిష్కరించి విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.జ్యోతి, యస్‌యన్.విజయ లక్ష్మీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అయిటిపాములలో... ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి, సిబ్బంది మండలంలోని అయిటిపాముల జిల్లా పరిషత్ హై స్కూల్లో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ రాగి లడ్డు పంపిణీ చేశారు. 10వతరగతి విద్యార్థులకు ఆయుష్షు మెడిసిన్ కిట్టు మెమొరీ బూస్టింగ్ కిట్టు బ్రహ్మీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్‌రావు, పార్మసిస్టు లక్ష్మీకాంతరావు, సైదులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలలో అధిక పోషక విలువలు:ఐసిడిఎస్ సరళ

పెద్దఅడిశర్లపల్లి,మార్చి25,(ప్రభాతవార్త):



చిరుధాన్యాలలో అధిక పోషక విలువలు ఉంటాయని ఐసిడిఎస్ కొండమల్లేపల్లి ప్రాజెక్టు అధికారి సరళ అన్నారు, అంగన్వాడి పోషక పక్షోత్స వాలులో భాగంగా శనివారం నాడు కిషోర్ బాలిక స్వరక్షా దినం ప్రచారంలో భాగంగా మండలంలోని గుడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చిరుధాన్యాల పోషక విలువలపై అవగాహణ సదస్సు కార్యక్రమను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక ఆహారాలపైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిరుధ్యానాలలు అయినా సద్దలు, పెసర్లు, శనగ వంటి మొలకెత్తే ధాన్యాలు తినడం వల్ల కిషోర్ బాలికలో ఫీచు పదార్థాలు వలన మెగ్నీషియం ఎక్కువగా ఉండడం కారణంగా రక్తహీనత తలెత్తకుండా ఉండేందుకు సహాయపడుతుంది అని ఆమె బాలికలకు వివరించారు, సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు, హక్కులపైన విద్యార్థులకు అవగాహణ కల్పించారు. యువకులతో పాటు బాలికలు అన్నిరంగాల్లో పోటీ పడాలన్నారు. చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వల్ల అనార్థాలు కలుగుతాయని, యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్ల చేయాలన్నారు. బాలికలు చదువులో ఎల్లప్పుడు ముందుండాలని సూచించారు. అమ్మాయిలు, అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ జె, రజిత, ఉపాధ్యాయులు పద్మ, జ్యోతి, వి.పద్మ, అంగవ్వాడి టీచర్స్ జయంతి, అలివేలు, సుజాత, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా వైద్యశిబిరం

మఠంపల్లి మార్చి 25 (ప్రభాతవార్త)

మండలంలోని బక్కమంతులగూడెంలో మెగా వైద్యశిబిరం ఏరా ్టు చేస్తున్నట్లు గ్రామానికి చెందిన డిప్యూటి కలె క్టర్ ్ అసోసియేషన్ ఫౌండర్స్, ప్రెసిడెంట్ బి.లచ్చిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రముఖ వైద్యులచే రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు ఆ యన తెలిపారు. లాండ్ స్టేట్ ఫౌండేషన్, పిఎక్స్ హాస్పటల్స్‌వారి సౌజన్యంతో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్యశిబిరంకు ముఖ్య అతిథిగా హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, దయానంద్ గుప్త ఎమ్మెల్సీ ప్రారంభోత్స వానికి విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరు సకాలంలో విచ్చేసి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సెర్ప్ ఉద్యోగులు

**జిల్లా కలెక్టర్‌ను కలిసి సెర్ప్ ఉద్యోగులు**

నల్లగొండ కలెక్టరేట్, మార్చి 25 (ప్రభాతవార్త)



సెర్ప్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంఎస్ నెం.11 ద్వారా పేస్కేల్ ఇచ్చి ్న సందర్భంగా శనివారం జిల్లా సెర్ప్ జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలెక్టర్‌ను పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి నర్సయ్య, మోహన్‌రెడ్డి, ఎపిఎంలు భాషపాక చంద్రశేఖర్, చౌగోని వినోద్, నరహరి, యాదయ్య, మేశ్వం రావు, ప్రభాకర్, హరి, పుల్లయ్య, సైదులు, శ్రీదేవి, పద్మ, సిసిలు గోపీనాథ్, అంజయ్య, శంకర్, సత్యనారాయణ, యాదయ్య, అడ్మిన్ అసిస్టెంట్ సట్టు శ్రీనివాస్ ఇతర జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కిరాణ షాప్ యజమానిపై దాడి

అడవిదేవులపల్లి మార్చి 25 (ప్రభాతవార్త)



మద్యం మత్తులో కిరాణషాప్ యజమానిపై దాడి చేసిన సంఘటన శనివారం మండలపరిధిలోని ఉల్సాయపాలెంగ్రామంలో చోటు చేసుకుంది. అడవిదేవులపల్లి ఎస్ఐ హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం మద్యం మత్తులో యువకుడు కిరాణాషాప్ యజమాని పానుగోతు పద్మను అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలపరిధిలోని ఉల్సాయపాలెం గ్రామంలో పానుగోతు పద్మ హుస్సేన్, ఆమె వికలాంగ అన ్నయ్య రామావత్ నాను వృత్తిరీత్యా కిరాణ షాప్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం చందంపేట మండలం ఉస్మాన్‌కుంట గ్రామానికి చెందిన పానుగోతు వాలియ ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతనితోపాటు మరి కొందరు పద్మ కిరాణా షాప్ దగ్గరకు వెళ్లి బీర్లు తాగాలని అడిగారు. బీర్లు అధిక ధరలకు అమ్ము తున్నావని నిందితుడు పద్మపై అసభ్యకరంగా ప్రవర్తించి ఆమెపై ఘర్షణకు దిగి చీరె, జాకెట్ చింపివేయడంతో అటుగా వెళుతున్న గ్రామస్తులు వెంకటరెడ్డి, పానుగోతు శ్రీను నిందితులను అడ్డుకున్నారు. దీంతో నిందితులు వెంకటరెడ్డిని చేతులను కట్టి వేసి పారిపోతుండగా వెంటనే గ్రామస్తులు నిందితులను పట్టుకొని పోలీసులకు అప్పగించాలనే ఉద్దేశ్యంతో వారిని వెంబడించగా నిందితులు కిందపడి గాయపడ్డారని తెలిపారు. ఒదితులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోషణ పఖ్వాడ కార్యక్రమం

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)



తిరుడలగిరి మండలంలోని జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పోషణ పఖ్వాడ కార్యక్రమాన్ని జిల్లా వైద్య అధికారి డా.కోటచలం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25, 27 తేదిలలో కిషోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు రక్త పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. రక్త హీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పోషక విలువల ఆహార పదార్థాలు తీసుకోవాలని వివరిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించే ఐరన్ మాత్రల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.వందన, ప్రధానోపాధ్యాయులు అశోక్, నాగరాజు, రజిని ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గం

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మండిపడ్డారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అదానీ కుంభకోణంపై చర్చ జరగకుండా బిజెపి అన్ని రకాల ప్రయత్నం చేస్తోందని అందులో భాగంగానే రాహుల్‌పై అనర్హత వేటు అని ధ్వజమెత్తారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్నారు. కోర్టు 30 రోజులు అప్పీల్‌కు సమయం ఇచ్చిందని అలాంటప్పుడు అనర్హత వేటు ఎందుకని ప్రశ్నించారు. కన్యకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను రాహుల్ ఎండగట్టారని, దాన్ని మోదీ జీర్ణించుకోలేకపోతున్నారని మోదీ కలియుగ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా రాహుల్ గాంధీకి అండగా ఉండాలని కోరారు.

## సోమయ్య మృతి పట్ల సంతాపం

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)

మున్సిపాల్టీలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మార్కెట్ యార్డు సీనియర్



హమాలీ మాజీ మేస్త్రీ కందుకూరి సోమయ్య శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. తన నివాసానికి వెళ్లి భౌతికగాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

డిండి, మార్చి 25 (ప్రభాతవార్త)



మండలంలోని ప్రతాప్‌నగర్ గ్రామపంచాయతీలో శనివారం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, మాజీ పిసిసి చీఫ్ నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా మంజూరు చేసిన రూ.10లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక సర్పంచి జెరుపుల లక్ష్మీతిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్నిరంగాలలో ్ల అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. నిధులను మంజూరు చేసి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లకు గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు భాస్కర్, మధుసూదన్‌రెడ్డి, రాములు, లోక్య వెంకటస్వామి, బత్తుల రాములు పాల్గొన్నారు.

# బిజెపిని గద్దె దింపటమే సిపిఎం లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని ఖూనీ చేసే విధంగా బిజెపి పాలన సాగుతుందని బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక శక్తులన్నింటిని ఏకం చేసే బాధ్యత సిపిఎం, సిపిఐ పార్టీలు తీసుకున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మత సామరస్యం, ప్రజాస్వామిక న్యాయం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జన చైతన్యయాత్ర శనివారం హుజూర్‌నగర్‌కు చేరుకుంది. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్యయాత్రకు భారీ స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డిలు పాల్గొని మాట్లడుతూ బిజెపి పాలనలో ప్రజాస్వామ్యంఅస్తవ్యస్తంగా మారిందని, ప్రజా కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అదానిలాంటి కార్పోరేట్ వ్యక్తులకు దేశ సంపద దోచిపెడుతున్నారన్నారు. మతం, కులంపేరుతో రాక్షస పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వాన్నిగద్దె దించాలని 8 రాష్ట్రాలలో దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకున్న బిజెపి రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నీరవ్, లలిత్‌మోడీ లాంటి వారు కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని అవి చెల్లించకుండా విదేశాలకు పారిపోయారని వారి దుర్మార్గాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అధ్య క్షులు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం దురా ్మర్గమనా ్నరు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతున్నారని బిఆర్ఎస్‌కు మా మద్దతు ఒటుందని మునుగోడు ఎన్నికలలో బిజెపిని ఓడించడం కోసమే బిఆర్ఎస్‌కు మద్దతునిచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనచైతన్యయాత్ర ఒపోతినేని సుదర్శన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, పల్లా వెంకటరెడ్డి, నాయకులు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, మురళి, వట్టెపుసైదులు, పాండునాయక్, యాకూబ్, కౌన్సిలర్ త్రివేణి వెంకటేష్, సిపిఐ జిల్లా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపిని భూస్థాపితం చేయడం ఖాయం

నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీని అభాసు పాలు చేయడం సమంజసం కాదని , ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజా దరణ పొందుతున్న రాహుల్ గాంధీని చూసి ఓర్వలేక ఆయనపై అక్రమ కేసులు బనాయించి ఆయనపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటని కేంద్ర బిజెపి ప్రభుత్వం పిరికిపంద చర్య అని నార్కట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డిలు తీవ్రంగా ఖండించి కేంద్ర వైఖరిపై మండి పడ్డారు. శనివారం రాహుల్‌పై వేటు నిర్ణయాన్ని నిరసిస్తూ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణమైన విషయం కానీ వాటిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు దేశ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో బిజిపిని భూస్థాపితం చేయడం ఖాయమని, రాహుల్ గాంధీపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీ వెంట ఉంటూ పార్టీ గెలుపు కోసం సైనికులుగా పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజి ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, సర్పంచ్‌లు కొమ్మనబోయిన మల్లేష్, నూకల శంకర్, ఉప సర్పంచ్‌లు వడ్డె భూపాల్ రెడ్డి, జక్కలి రమేశ్, జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, పసునూరి కోటయ్య, జెర్రిపోతుల భరత్, మామిడి సుధాకర్ రెడ్డి, బైరోజు వెంకటాచారి, బొడిగె స్వామి, మేడబోయిన బాలు, మేడి నవీన్, షరాఫ్ , సూర ఆంజనేయులు, బింగి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ అరోగ్యం

మిర్యాలగూడ క్రైం, మార్చి 25 ప్రభాతవార్త



గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ అరోగ్యం పొందవచ్చునని డిడబ్ల్యూఓ సుభ్రద అన్నారు. శనివారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో సత్యసాయిమందిర అవరణలో జరిగిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ అరోగ్యం కలుగుతుందన్నారు. ఐసిడిఎస్ కేంద్రాల్లో చిరుధాన్యాలతో కూడిన అహారం ద్వారా పౌష్టికాహారం అందుతుందని పేర్కొన్నారు. సిడిపిఓ మమత మాట్లాడుతూ మహిళలకు రాగులు, కొర్రలు, జొన్నలు, అరికెలు, సజ్జలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రోజు వారి అహారంలో తీసుకోవడం వలన రక్తహీనత సమస్యలను అదిగమించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేసా రవి, పోషణ్ అభియాన్ డిస్ట్రిక్ట్ కో-అర్డినేటర్ సతీష్, డిపిఎ సైదమ్మ, బ్లాక్ కోఅర్డినేటర్ కవిత, డాక్టర్ లక్ష్మిప్రసన్న, షీటిమ్ ఎఎస్ఐ రమణారెడ్డి , సూపర్‌వైజర్లు రేవతి, పద్మ, రాధిక, లీలాకుమారి, మాధవి, నజిమాబేగం, జ్యోతి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి


మిర్యాలగూడ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనులు పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని తుంగపాడ్, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో అన్‌లైన్ మస్టర్ నిర్వహణ, పనులు జరుగుతున్న తీరు, పోటోలను విధిగా తీయాలన్నారు. అమె మాట్లాడుతూ వననర్సరీల్లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అమె వెంట ఇంచార్జ్ ఎపిఓ కళావతి, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గంజి యాదగిరి, సోమిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన పల్స వెంకన్న అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరు చేయించిన రూ. 2. 5లక్షల ఎల్ఓసి చెక్కును శనివారం వారి కుటుంబ సభ్యులకు నార్కట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బేస్‌బాల్ స్టాఫ్ బాల్ ఎంపిక: మల్లేష్‌యాదవ్

మిర్యాలగూడ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

తెలంగాణ బేస్‌బాల్ సాఫ్ట్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈనెల 27న సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బేస్ బాల్ స్టాఫ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చిర్ర మల్లేష్‌యాదవ్ తెలిపారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పిజి కళాశాలలో 27న ఉదయం 6గంటలకు సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్స్ సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలక్షన్‌కు ముఖ్యఅతిధులుగా బేస్‌బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్వేత, కోశాధికారి డాక్టర్ కె. కృష్ణలు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు పాల్గొని సెలక్షన్ ట్రయల్స్‌ను విజయవంతం చేయాలన్నారు. క్రీడాకారులు తప్పని సరిగా అధార్‌కార్డు, పాస్ ఫోటో వెంట తీసుకొని రావాలిసిందిగా కోరారు.

# మీనా కళాశాల అధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై సర్వే



యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్),మార్చి 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ఎస్ఎస్, యూబిఎసెల్ అధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల గురించి మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో శనివారం సర్వే చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెఎన్టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ కో-అర్డినేటర్ డాక్టర్ సైదానాయక్, కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర గ్రామాలను దత్తత తీసుకొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, జ్ఞాన సముదాయాన్ని అందిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ షహలాబూతుల్, ప్రిన్సిపల్ డాక్టర్ నేతల హరిబాబు, వాణి, రమేష్, పూజ, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 28న బహిరంగ వేలం: సిఐ నజీర్‌పాషా

మిర్యాలగూడ క్రైం, మార్చి 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో జప్తు చేసిన 8 ద్విచక్రవాహనాలకు ఈనెల 28న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి నల్లగొండ అదేశానుసారం మిర్యాలగూడ ఎక్సైజ్ కార్యాలయంలో జరిపే బహిరంగ వేలంలో అసక్తి గల వారు పాల్గొనాల్సిందిగా కోరారు.

# ఆత్మహత్యే శర్యణం అంటున్న యువ కాంట్రాక్టర్

## ...మున్సిపాలిటీ బిల్లులు రావడంలేదని ఆవేదన

చండూరు,25మార్చి,(ప్రభాతవార్త):

చండూరు పురపాలక పరిధిలో మున్సిపాలిటీ బిల్లులు రావడంలేదని, ఇక ఆత్మహత్యే శర్యణం అని అంగడిపేటకు చెందిన వెంకన్న అనే యువ కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. చండూరు మున్సిపాలిటి పరిధిలోని అంగడిపేటకు చెందిన వెంకన్న అనే యువకుడు ఉపాధి మార్గం కోసం 3ఏళ్ల క్రితం కాంట్రాక్టు వైపు దృష్టి సారించాడు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో సుమారు 50లక్షలకు పైగా వివిధ అభివృద్ధి పనులు చేశానని, కానీ తనకు ఇప్పటివరకు 9లక్షల పైచిలుకు మాత్రమే బిల్లులు వచ్చాయని వెంకన్న తెలిపారు. మిగిలిన డబ్బుల కోసం గత రెండేళ్లగా మున్సిపాలిటీ చుట్టూ తిరుతున్నా మున్సిపాలిటీలో చాలీవాలని నిధులు ఉన్నాయని జనరల్ ఫండ్‌తో జీతాలు సరిపోక ఇబ్బంది పడుతున్నామని, ఇక నీకు ఎక్కడ తెచ్చి ఇచ్చేది అంటూ అధికారులు ఎప్పటికప్పుడు మాట దాటవేస్తున్నారని అన్నారు. తెచ్చిన అప్పులకు మిత్తీలు పెరుగుతూ, అప్పు ఇచ్చిన వారి నుండి వత్తిడి పెరుగుతూ ఉండటంతో మానసిక వేదనకు గురవుతున్నానని వెంకన్న తెలిపారు. బిల్లు విషయంలో అధికారులు పట్టించుకోవడంలేదని ఇక తనకు ఆత్యహత్యే శరణ్యం అని కుమిలిపోయారు. నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధుల మాటలు విని మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. సంబందిత అధికారులు స్పందించి తన లాంటి మధ్యతరగతి కాంట్రాక్టర్లను ఆదుకోవాలని, మున్సిపాలిటీలకు అధిక నిధులు కేటాయించాలని, అదేవిదంగా తనకు రావలసిన బిల్లులు వెంటనే అందించి ఆదుకోవాలని వెంకన్న పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు.



# అగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తా

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,25మార్చి,(ప్రభాతవార్త):

అగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రైవేట్ ఉద్యోగుల భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన అగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తన నిధులనుండి యూనిట్ కార్యాలయం నిర్మాణానికి మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం ఉగ్యోగుల సంఘం సభ్యులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు, వెంకటేష్ గౌడ్, అగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గులాం జాఫర్, ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్‌కుమార్, అలుగుబెల్లి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంభంపాటి వెంకటేష్, కోశాధికారి యాద వెంకట్రామయ్య, సహాయ కార్యదర్శులు గుండాల శ్రీకాంత్, చాట్ల అఖిల్, సహాయ కోశాధికారి జూలకంటి నరేందర్‌రెడ్డి, షేక్ జావీద్, హనుమంతు, సైదులు, జూలూరి ఆంజనేయులు, బొడ్డు కొండల్, సుదాకర్, యాద రాములు, జల్ల వెంకటేష్, రతన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎ ఖైజర్‌ఖాన్ జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి,25మార్చి,(ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి మండ కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఎంపిపి మన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ,వార్డు సభ్యులు ఎంఎ ఖైజర్ ఖాన్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి ,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,ఎంఎ ఖైజర్‌ఖాన్‌ను శాలువాతో సన్మానించారు. ఈ వేడుకలలో నాయకులు ఎంపిటిసి సభ్యులు జగన్నాయక్, వరికుప్పల శ్రీనివాస్, కందుల వెంకట్‌రెడ్డి, కిషన్ నాయక్, ఉప సర్పంచులు మూడావత్ మంగ్యానాయక్, యేకుల సురేష్, మోత్యా నాయక్, భోభన్, రమేష్ నాయక్, చేపూరి కార్తీక్, పెద్దిశెట్టి మహేందర్, ఎండి. ఖదీర్, నాగేంద్ర, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# టిబి నోడల్ ఆఫీసర్‌కు అవార్డు

చింతపల్లి,25మార్చి,(ప్రభాతవార్త):




చింతపల్లి మండలంలో టిబి నోడల్ ఆఫీసర్ విజయకు జిల్లా ఉత్తమ టిబి యూనిట్ అవార్డును దేవరకొండ డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో డిప్యూటి డిఎంహెచ్ఓ కృష్ణకుమారి అందజేశారు. టిబి వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టిబి నోడల్ అధికారిణి , సూపర్వైజర్ విజయ, బెస్ట్ మోటివేటర్ ఆశావర్కర్ యాదమ్మ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ టిబి వ్యాధి శాశ్వత నిర్మూలనకు కృషి చేస్తామని అన్నారు.

## జాతీయ పోషనవారోత్సవాలలో పండ్లు పంపిణీ

తిప్పర్తి, మార్చి 25, (ప్రభాతవార్త) :



గర్భిణీ స్త్రీలకు మరియు పిల్లలకు నిర్వహించిన పోషన అభియాన్ కార్యక్రమానికి పజ్జూరు గ్రామానికి చెందిన యూత్ నాయకుడు కస్పరాజు శ్రీకాంత్ స్పాన్సర్ చేసిన బలవర్ధకమైన ఆహారం అయిన పండ్లు, చిరుధాన్యాలు, మిల్లెట్స్‌ను స్థానిక సర్పంచ్ మేయిజ్, సీనియర్ జర్నలిస్ట్ రాగి మురళి, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. భావి పౌరులకు సమాజానికి అందించే మాతృమూర్తులకు పౌష్టికాహారం పట్ల ఆవగాహన కల్పించే ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన కస్పరాజు శ్రీకాంత్‌కు పజ్జూరు సర్పంచ్ మోహిజు గ్రామస్తులు అభినందించారు.

## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

దేవరకొండ,25మార్చి,(ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం కర్మిక, ప్రజా, కర్షక, వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 27న నల్లగొండలో జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నారి ఐలయ్య పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో యాత్రకు సంబందించిన వాల్ పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ నరేంద్రమోడి అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా చేసిందని, పోరాటాలతో కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తోందన్నారు. వ్యవసాయ కూలీలకు రోజుకు 178 రూపాయలు మాత్రమే ఉండాలని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటి సభ్యులు నల్ల వెంకటయ్య, ఎండి రహీం, మండల కార్యదర్శి రాములు, నల్ల శ్రీను, ఎద్ల కాశయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరికి పలువురి అభినందనలు

త్రిపురారం, మార్చి 25 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు, మండలకేంద్రానికి చెందిన దస్తగిరి సాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎన్నికైనందున అయనను నిడమనూర్ మార్కెట్‌కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు మైనార్టీలందరు సంఘటితంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు రామచంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మిరియం ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం

మిర్యాలగూడ రూరల్, మార్చి 25 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ మండలం యాదాగ్రవల్లి గ్రామానికి చెందిన రావిరాల అరుణ్‌కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ సమీపంలోని మిరియం పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



చండూరు,25మార్చి,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన పాలాది చెన్నమ్మ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట పద్మశాలి నాయకులు కోమటి వీరేశం, రావిరాల నగేష్, తిరందాసు శ్రీను, డిసిసిబి డైరెక్టర్ జూలూరి శ్రీను, బిఆర్ఎస్ నాయకులు గంజి వెంకటేశం, కొంపల్లి వెంకన్న, దొంతరగొని వెంకట్ ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి

## ...మున్సిపల్ కమీషనర్

చండూరు,25మార్చి,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార వాణిజ్య సముదాయాల యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఎండి ఖాజా మొయినొద్దీన్ అన్నారు. శనివారం చండూరు మున్సిపాలిటి పరిధిలోని వ్యాపార సముదాయాలను ఆయన సందర్శించారు. అనుమతి లేకుండా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, షాపులను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

*గుర్రంపోడ్, మార్చి 25, ప్రభాతవార్త :*

మండలంలోని పాల్వాయి గ్రామపంచాయతీలో శుక్రవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సిఎం ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ దిశలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అయినా రైతు భీమా రైతు బంధు ఉచిత కరెంటు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవడంతో పాటు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించినాడని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వృద్ధులకు వికలాంగులకు ఆసరా పింఛను పెంచడంతో పాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కేసీఆర్‌కి ఇటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ అని రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద పార్టీగా ఎదుగుతుందని అన్నారు. అనంతరం శాలివాహన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, గుర్రంపోడ్ జెడ్పిటిసి గాలి రవికుమార్, మాజీ సర్పంచ్ వెంకటాపురం అచ్చాలు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బైరెడ్డి సత్యనారాయణ, నల్ల శ్రీరాములు, బొడ్డుపల్లి తిరుపతయ్య, వెంకటాపురం, విష్ణు, వడ్లపల్లి మహేందర్‌రెడ్డి, శివ, శ్రీరాములు, నరసింహ, శ్రీను, వెంకటయ్య, రాంబాబు, గిరి, శ్రీను, గోగు శేఖర్, రమేష్, లింగయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఆరో వార్షికోత్సవం

*గుర్రంపోడ్, మార్చి 25, ప్రభాతవార్త :*


గుర్రంపోడ్ మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆరో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు స్వామివారి కళ్యాణోత్సవం వేద పండితుల వేదమంత్రాలతో పచ్చని తోరణాల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ చైర్మన్ జాల పెద్ద సత్తయాదవ్ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సాయంత్రం స్వామివారిని కోలాట బృందాలచే వాడవాడలా స్వామివారి ఊరేగింపు కారనక్రమం కొనసాగింది. ఇట్టి ఊరేగింపు కార్యక్రమంలో జెడ్పిటిసి గాలి సరితరవికుమార్, ఎంపిటిసి కుప్పరాములు, బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె సైదిమియా, సైదులు, నరసింహారెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, చక్రపాణి, మండలి లింగయ్య యాదవ్, కుప్ప మహేష్ మరియు తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధిలో తమ వంతు సహకారం

*తిప్పర్తి, మార్చి 25, ప్రభాతవార్త :*

ఆలయాల అభివృద్ధిలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మామిడాల గ్రామపంచాయితీలోని బొల్లెద్దు కుటుంబ సభ్యుల రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంలో భాగంగా శనివారం ఆలయ దర్వాజ ప్రతిష్టాపన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పరిషత్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బొల్లెద్దు కుటుంబీకులు రామ్‌రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఆలయ నిర్మాణంలో భాగంగా జెడ్పిటిసి రామ్‌రెడ్డి రూ. 30వేలు కానుకగా అందజేశారు. అదే విధంగా గ్రామంలో అనుములపూరి వారి కుటుంబీకుల ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 50వేలు కానుకగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్తపల్లి సిరివెన్నెల ఈదయ గార్లు నల్లగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లెద్దు వెంకన్న, వార్డు సభ్యులు బొల్లెద్దు సరస్వతి భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు కొత్తపల్లి సైదులు అనుములపూరి నవీన్‌బాబు, శరత్‌బాబు, అనిల్, ప్రభా, ఏసోబు యాకోబు, సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*తిప్పర్తి, మార్చి 25, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ సూచనతో కేటిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబీకుల ఆత్మీయ సమ్మేళనం ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్‌లు అన్నారు. ఆదివారం జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి రాకతో తిప్పర్తి సబ్‌మార్కెట్ యార్డులో సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి గ్రామం నుంచి 200కు పైగా పార్టీ కార్యకర్తలు వస్తున్నారని గత తొమ్మిది సంవత్సరాలుగా పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు పార్టీలో నిరంతరం కష్టపడే కార్యకర్తలు పలకరింపుతో ఈ సమావేశం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి ఏనుగు వెంకటరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, మర్రి శ్రీనివాస్ ముదిరాజ్, పాశం సంపత్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు, తిప్పర్తి గ్రామశాఖ అధ్యక్షులు గుండెబోయిన సైదులు, స్థానిక సర్పంచ్ రమేష్, జాకటి మోష, కొమ్ముగిరి జాకట్ ఆనంద్. బొంగరాల అంజయ్య, నల్పరాజు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పానగల్ బైపాస్ చేపల విక్రయదారుల సంఘం ఎన్నికలు

*నల్లగొండ అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త :*



పానగల్ బైపాస్ చేపల విక్రయదారుల సంఘం ఎన్నికలు డివిజన్ అధ్యక్షుడు గడిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా మంగలిపల్లి శంకర్, అధ్యక్షుడిగా వడ్డబోయిన ఆంజనేయులు, ఉపాధ్యక్షునిగా గుండు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సింగం శ్రీనివాస్, కార్యదర్శిగా గుండు ఆంజనేయులు, కోశాధికారి రాసమల్ల యాదగిరి, డైరక్టర్లుగా పూస భిక్షపతి, గుండు శంకర్, మంగలిపల్లి ముత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడుతూ పానగల్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో చేపల మార్కెట్ లేక చేపల విక్రయదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చేపల మార్కెట్ ఏర్పాటు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పానగల్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో చాపల మార్కెట్ ఏర్పాటు చేసి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పానగల్ బైపాస్ రోడ్డు చేపల విక్రయదారులు పాల్గొన్నారు.

# మిత్రులతో సంపూర్ణేష్ బాబు

*నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త*



హైదరాబాదునుండి విజయవాడ వెళుతున్న మార్గమధ్యంలో తమ మిత్రులతో సరదాగా కొంతసేపు గడిపారు నటుడు సంపూర్ణేష్ బాబు. శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని తన మిత్రుడు బిఆర్ఎస్ మండల నాయకుడు మట్టిపల్లి శ్రీనివాస్‌ను ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మరియు గ్రామస్తులు ఆయనకు శాలువాలతో సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నార్కట్‌పల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కూడా ఆయనను ఘనంగా సన్మానించి ఉగాదిశుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటాచారి, శ్రీనివాసాచారి, మట్టిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య బస్సు యాత్ర బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

*నకిరేకల్, మార్చి 25, ప్రభాతవార్త :*

మార్చి 17న ప్రారంభించబడిన బస్సు యాత్ర 27వ తారీకు న నకిరేకల్‌కు చేరుకుంటుంది. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ స్థలాన్ని పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ మతసామరస్యం సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యవంతులు చేస్తూ సాగే జనచైతన్య బస్సు యాత్ర 27వ తేదిన నకిరేకల్‌కు రావడం జరుగుతుంది. ఈ సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేసి మోడీ అమిత్‌షా పాలన నేతృత్వంలో లక్షల కోట్లు కార్పొరేట్లకు కట్టబెడుతూ భారాలను పేద ప్రజలపై మోపుతూ అంబానీ ఆదానీల తొత్తుగా మారారు గ్యాస్ పెట్రోల్ డిజిల్‌తో సహా నిత్యవసర సరుకులు ధరలు నాలుగు రెట్లు పెంచారు. ధరల పెరుగుదల కారణంగా కార్పొరేట్ సంస్థలు వేల కోట్ల రూపాయాల లాభాలను పోగేసుకున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసుకున్నారు. ఈ రకమైన దోపిడి వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ 27వ తేదిన జరిగే బహిరంగ సభకు ప్రజలు ప్రజాస్వామికవాదులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల టౌన్ కార్యదర్శులు రాచకొండ వెంకటగౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, వెంకటయ్య, వంటెపాక కృష్ణ సాకుంట్ల నరసింహ, ఆదిమల్ల సుధీర్, పుట్టముత్తి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ఆయుపట్టే రైతులు

మోత్కూరు, ప్రభాతవార్త :

రైతు సహకార సంఘాలకు రైతులే తమ సంఘాలను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మోత్కూరు ఆర్యవైశ్య సంఘం భవన్‌లో 54వ సర్వసభ్య సమావేశం శనివారం కంచర్ల అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ .. 1397 సభ్యులతో పొందిన పంట రుణాలను సకాలంలో రైతులు వడ్డీని చెల్లించి ఆరు మాసాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 11.12.2018 లోపు అప్పు పొందిన వారికి అసలు మాఫీ అయ్యే అవకాశం ఉన్నందున అప్పు పొందిన ప్రతి ఒక్కరూ రైతులు రెన్యువల్ చేసుకుని సహకార సంఘాలకు తోడ్పడాలని ఆయన కోరారు. దీర్ఘకాలికంగా పొందిన



అప్పులను రెన్యువల్ చేసుకుని 35 శాతం ఓటీఎస్ మాఫీ రైతులకు వర్తిస్తుందని, జూన్ 30.2023 వరకు సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పనిచేస్తుందని, రైతులకు పంట రుణాలు ఇవ్వడమే కాక ఎకరానికి రూ.10వేల ఆర్థిక సహాయం ఇచ్చి చేయూతనిస్తుందని రైతు భీమా, రైతు పంట నష్టం లాంటి సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి క్షణం రైతుల కోసమే కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన గుర్తుచేశారు. జీవో నెంబర్ 44తో ఉద్యోగ భద్రత వచ్చినందున ఉద్యోగులు బాధ్యతయుతంగా సహకార సంఘంలో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేలపూడి వెంకటేశ్వర్లు, మోత్కూరు, అడ్డగూడూరు మండల రైతు సమన్వయ కమిటీ కో.ఆర్డినేటర్‌లు కొండా సోమమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య, సంఘ డైరెక్టర్‌లు సామ పద్మరెడ్డి, పురుగుల మల్లయ్య, దేవసరి రాములు, జిట్ట లక్ష్మయ్య, కారుపోతుల ముత్తయ్య, బుష్పాక సుజాత, బండ పద్మ, సహకార సంఘ కార్యదర్శి వరలక్ష్మి, సంఘ రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న భువనగిరిలో జరిగే సీపీయం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి

మోత్కూరు, ప్రభాతవార్త :

మార్చి 28న భువనగిరిలో జరిగే సీపీయం బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీయం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరు మండల, పట్టణ కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ... కేంద్ర ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలపై భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసి బీజేపీ కుట్రలను ప్రజలకు తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మూడు జాతలు నడుస్తున్నాయని, అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీపీయం పొలిట్‌బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు




యాదగిరి, జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల రాములు, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు పైళ్ళ రామిరెడ్డి, దడిపెల్లి ప్రభాకర్, పూరెళ్ళ నర్సింహా, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, కొంపెల్లి గంగయ్య, సైదులు, తాటి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పీరీల కొట్టానికి 100 సిమెంట్ బస్తాల విరాళం

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండల పరిధిలోని పడిచేటి గ్రామంలో ముస్లీంలు, హిందువులు, కులాలకు అతీతంగా భావించే మొహరం పండుగకు పీర్ల కొట్టానికి సరైన వసతులు లేనందున కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు ఇటుకాల చిరంజీవి రూ.40వేలతో 100 సిమెంట్ బస్తాలను శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇటికాల చిరంజీవి మాట్లాడుతూ .. కులాలకు అతీతంగా నిర్వహించే పీర్ల పండుగ ప్రజలందరూ సంబురంగా నిర్వహించుకోవాలని, అందులో భాగంగా తన వంతు చేయూతగా రూ.40వేలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కారుపోతుల వెంకన్న, చిప్పలపెల్లి పరుశురాములు, కందుకూరి మురళి, ఎం.డీ.సమీర్, కిరణ్, సైదులు, సోమరాజు, కొడిశెట్టి గ్రామశాఖ అధ్యక్షులు జిట్టా అంజయ్య, ఉపాధ్యక్షుడు వంగాల సత్తయ్య, బండ సైదులు, నల్ల రామనర్సయ్య, మాజీ సర్పంచ్ చిందల ఎల్లయ్య, ఎం.డీ.చాంద్‌పాషా, ఎం.డీ.అజ్జు, ఎం.డీ.అనిఫ్, ఎం.డీ.జహంగీర్, జిట్ట మల్లేశం, జిట్ట లోకేష్, ఎర్ర చంద్రయ్య, రచ్చ చంద్రు, కే.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జన చైతన్య యాత్ర చేయాలని గోడపత్రిక ఆవిష్కరణ

గుండాల ప్రభాతవార్త:

బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మత సామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం పరిరక్షణ, సామాజిక న్యాయం కోరతూ సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2023 మార్చి 15 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే మార్చి 28న ఆలేరు నుండి భువనగిరి వరకు జరిగే సిపిఎం జనచైతన్య యాత్రలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకికవాదులు, మేధాశులు ఈ కార్యక్రమంలో భాగ్యస్వాములు కావాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ప్రజలను కోరారు. శనివారం గుండాల బస్టాండ్‌లో సిపిఎం జనచైతన్య యాత్ర గోడ పత్రికను మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ, అమిత్షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ దేశమంటే అంబానీ ఆదానీలా సొత్తుగా మార్చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్, మద్దెపురం శంకర్, సైదులు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహూల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాసా లక్ష్మారెడ్డి, నాయకులు కందడి అనంతరెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, ముద్దుసాని సిద్దులు, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, కట్టెపోల హనుమంత్‌గౌడ్, పోరే మల్లేశం, రాష్ట్ర బోయిన పాపయ్య, గుండెగాని అయిలయ్య, పోతగాని మల్లేశం, సి.హెచ్.అనిల్, డీ.నవ్య, తదితరులు ఉన్నారు.

# ఆయుష్మాన్ కార్డులపై అవగాహన

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



పేద ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డుల నమోదు కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద సొసైటీ చైర్మన్ తుమ్మల మురళీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద ప్రజలకు రూ.5లక్షల వరకు ఉచిత ఆరోగ్య సదుపాయం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గజరాజు కాశీనాథ్, బండారు సత్యనారాయణ, రాఘటి మచ్చగిరి, బొడ్డు శివయ్య, మమత, ఐలమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపల్లి పాపయ్య సంతాప సభ


ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :




మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన సీనియర్ సీపీఐ నాయకులు తాళ్ళపల్లి పాపయ్య సంతాప సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఐ పార్టీకి పాపయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, తాళ్ళపల్లి నర్సింహా, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనర్సయ్య, నాయకులు పైళ్ళ యాదిరెడ్డి, కే.హరిశ్చంద్ర, జల్ది రాములు, దయాకర్‌రెడ్డి, వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# ఎల్‌ఓసీ అందజేత

గుండాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కునగళ్ల లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో సతమతవుతుండగా అత్యవసర పరిస్థితుల్లో చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పటల్లో చేర్పించారు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రూ.2,50,000 ఎల్‌ఓసీని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరధ గుప్తా, కునగల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు

## ఎన్నో సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్న తెలంగాణ

## కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలి

## ఆత్మీయసమ్మేళణంలో కడియం

నార్కట్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు వాటినిపై ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజి ఉపముఖ్యమంత్రి జిల్లా ఇచార్జి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలం జువ్విగూడెం గ్రామంలో 15 గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార యకర్తలతో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళణంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు నిధులు మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం ఎటువంటి నిధులు మంజూరు చేయకుండా కేంద్రం మొండి చూపించినా సమస్యలను అధిగమిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముందుకు దూసుకెళుతుందని ఆయన అన్నారు. నవంబర్‌లో బహుశా ముందస్తు ఎన్నికలు వచే చ్చ అవకాశాలు కనిపిస్తున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వారిలో



ఉత్సాహాన్ని నింపారు. ఎన్నికలు వచ్చినా ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్‌దేనని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి ఎదో ఒక విధంగా తమ సంక్షేమపథాకలతో అండగా నిలచిన కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయినుండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 24 గంటల విద్యుత్ సరఫరా ఘనత కేసీఆర్‌దేనని, రైతులకు రైతు బంధు, రైతు భీమా, ఆడపిల్లలకోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్న ఘనత కూడా కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. అంతకుముందు సమ్మేళణంలో పాల్గొనడానికి వచ్చిన కడియం శ్రీహరికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో 20ఏళ్లపాటు అధికారంలో బిఆర్ఎస్

## నూతన మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారం

## - రైతుల పక్షపాతి సిఎం కెసిఆర్

## - ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మరో 20ఏళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌నూతన కమిటి ప్రమాణ స్వీకారంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్ నుండి సుమారు 1000 బైక్‌లతో కోలాటాలు, డప్పు చప్పుళ్లు, డిజె సౌండ్స్, బాణసంచాలు కాలుస్తూ నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయలుదేరి ఇందిరాసెంటర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ కారా యలయంకు చేరుకున్నారు. వారికి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఘనస్వాగతం పలికారు. అనంతరం హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా దొంతగాని లక్ష్మమ్మ, వైస్ చైర్మన్‌గా ముడెం రామలింగారెడ్డితోపాటు 16మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని అన్నారు. గత 30 ఏళ్లలోహుజూర్‌నగర్‌లో జరగని అభివృద్ధి కేవలం 3 ఏళ్లలోనే చేశానని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్ధేశ్యంతో అడుగడుగునా కోర్టుల్లో కేసులు వేస్తున్నారని, ఎన్ని కేసులు వేసినా అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. మరో నెలరోజుల్లో హుజూర్‌నగర్ మెయిన్‌రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రైతుల కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టని అనేక సంక్షేమపథకాలు ప్రవేశ పెట్టి వాటిని అమలు చేస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతుల కోసమే టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర చ్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఎరగాని గురవయ్యగౌడ్, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, దొంగరి మంగమ్మ, దొంత గాని పద్మ శ్రీనివాస్, అట్లూరి హరిబాబు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ అమర్, ప్రజాప్రతినిధు లు, నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కక్షసాధింపు చర్యలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేశారని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దును నిరసిస్తూ శనివారం స్థానికఇందిరాసెంటర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధంచేసి భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే ంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని పార్లమెంట్‌లో ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేశారని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కే ంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఎవరినైనా వ్యక్తిగత కక్షలతో ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తారో చెప్పడానికి రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు నిదర్శనమన్నారు. రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించడంతోపాటు పార్లమెంట్ సభ్యత వ్యం రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో చీకటిరోజు అనా న్నరు. ఇది భారతదేశప్రజాస్వామ్య వ్యవస్థను రద్దు చేయడమేనని విమర్శించారు. నీతి, నిజాయితీ, నిరాడంబరతకు నిదర్శనం రాహుల్‌ాంధీ అని ఆయన వెంట దేశ ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తేజావత్ రాజానాయక్, కోతి సంపత్‌రెడ్డి, కొండ సత్యనారాయణ, జక్కుల మల్లయ్య, బెల్లంకొండ గురవయ్య, మేళ్ళచెరువు




ముక్కంటి, పోతనబోయిన రామ్మూర్తి, చింతకాయల రాము, వెలిదండ వీరారెడ్డి, కోళ్లపూడి యోహాన్, సులువ చంద్ర శేఖర్, సుబ్బరాజు, మోదాల సైదులు, లచ్చిమళ్ల నాగేశ్వరరావు, శ్రీనివాస్, బుల్లెద్దు కార్తీక్, దొంతగాని జగన్, కస్తాల రవీందర్, రెడపంగు రాము, కృష్ణ, రాము, శివ, సంజయ్‌నాయక్, నర్సింగ్ ఉపేందర్, ఐలవీర కృష్ణ, అధిక సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనర సిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట నష్టబోయిన రైతులకు అండగా నిలిచిన కేసిఆర్

మోత్కూరు, ప్రభాతవార్త :

రైతు బాంధవుడు, రైతు పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అని మరోసారి నిరూపించుకన్నాడని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు మార్కెట్ కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు, మామిడి నిమ్మ తోటల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ప్రకటించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పట్ల ఉన్న ఉదాసీనతను చాటుకున్నారని ఆయన అన్నారు.



ప్రతి క్షణం రైతుల కోసం ఆలోచిస్తూ రైతుల క్షేమమే తన క్షేమంగా భావించి భారతదేశంలోనే తెలంగాణ రైతులను ఉన్నత శిఖరాలకు ఎదిగించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందని ఆయన అన్నారు. బీజేపీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అందించని సహకారం తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అందిస్తున్నాడని ఆ ప్రభుత్వం కేసిఆర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా దేశ ప్రజలను ముందుకు తీసుకుకోవడానికి కేసిఆర్ ప్రయత్నం చేస్తున్నాడని, అందుకు రాష్ట్ర ప్రజలు, రైతులు ఆయనను వెన్నంటి ఉండాలని ఆయన కోరారు. రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రభుత్వం బిజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య, బీసీసెల్ అధ్యక్షుడు పానుగుల విష్ణుమూర్తి, కూరెళ్ళ దాసు, కొణతం జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.